www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 315 ISSUE : 315 | శనివారం, 11 ఏప్రిల్, 2026 SATURDAY, APRIL 11, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## సంధిపై సందిగ్ధం



2 లో..





## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రయోజనాల కోసమే

# మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులు

- పోలింగ్ తర్వాతే పార్లమెంటు సమావేశాలను పెట్టాలని లేఖ రాసినా పట్టించుకోలేదు
- ఎన్నికల ప్రక్రియ మధ్యలో సమావేశాల నిర్వహణ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించడమే
- అసెంబ్లీ ఎన్నికల తర్వాతే రెండు బిల్లులను పెట్టాలి.. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాలు.. జనగణన తర్వాతే డీలిమిటేషన్ చేయాలని డిమాండ్
- 15న ప్రతిపక్ష నాయకులతో ఖర్గే సమావేశం.. బిల్లులపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం
- లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచితే దక్షిణాదికి నష్టమేనని పునరుద్ఘాటించిన రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రయోజనాల కోసమే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజక వర్గాల పునర్విభజన బిల్లును పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరిట నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని మండిపడింది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింకు పెట్టడం రాజ్యాంగబద్ధం కాదని స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాతే ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టాలని, లేకపోతే 'తీవ్ర పరిణామాలు' తప్పవని హెచ్చరించింది. ఎన్నికల తర్వాతే పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని, అది కూడా అఖిలపక్ష సమావేశంలో చర్చించిన తర్వాతే ఓ నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. జన గణన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన చేయాలని గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని తేల్చి చెప్పింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన 3 గంటలకుపైగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) శుక్రవారం ఢిల్లీలో సమావేశమైంది. పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, మిగతా 2లో..



2 లో..

## డీలిమిటేషన్‌తో అన్యాయం చేస్తే ప్రజా ఉద్యమాలు

- 50 శాతం సీట్ల పెంపుతో అంతరం ఇంకా పెరుగుతుంది..
- ఆర్థిక వ్యవస్థలో దక్షిణాది వాటా ఆధారంగా సీట్ల పెంపు
- ఈ అంశాన్ని మెరిట్‌గా తీసుకుని డీలిమిటేషన్ చేపట్టండి
- రాజకీయ కారణాలతోనే కొన్ని పార్టీలు దీనిపై సైలెంట్
- మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకూ కోటా కల్పించాలి: సీఎం



## రాష్ట్రపతి, ప్రధానితో

# గవర్నర్ భేటీ

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం వేర్వేరుగా భేటీ అయ్యారు. తొలుత రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ముతో సమావేశమైన గవర్నర్.. అనంతరం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా రాష్ట్రపతి, ప్రధానితో సమావేశమయ్యారు.





## జస్టిస్ యశ్వంత్‌వర్మ రాజీనామా

- రాష్ట్రపతికి రాజీనామా లేఖ.. ఆవేదనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

2 లో..



### రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది..

## కేంద్రాన్ని వివరణ కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను సుప్రీంకోర్టును శుక్రవారంనాడు విచారణకు స్వీకరించింది. దీనిపై సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం కేంద్రాన్ని వివరణ కోరింది. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏజెంట్లు ఇచ్చిన హామీలతో టూరిస్టు, స్టూడెంట్ ఇతర చట్టబద్ధమైన వీసాలతో వీరంతా రష్యా వెళ్లారని, అయితే వారి పాస్‌పోర్టులు, గుర్తింపు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని, వారి కదలికలపై ఆంక్షలు విధించారని, వీరిని ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొనేలా ఒత్తిడి తెచ్చారని బాధిత కుటుంబాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వారి ఆచూకీ కోసం దౌత్యపరమైన చర్యలు తీసుకునేలా కేంద్రాన్ని ఆదేశించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి. ఉక్రెయిన్‌తో రష్యా చేస్తున్న యుద్ధంలో కొందరు గాయపడటం, మరికొందరు నిర్బంధంలో ఉన్నట్టు తమకు తెలిసిందని పిటిషన్లర తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ఈ అంశాన్ని పరిశీలించి కేంద్రం నుంచి సూచనలు తీసుకుంటామని కోర్టుకు తెలియజేశారు. మిగతా 2లో..

# రేపటి నుంచి భానుడి భగభగ



- రాష్ట్రమంతా 40 డిగ్రీలకు పైగానే.. • కొన్ని జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే చాన్స్ • హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 10:

రాష్ట్రంలో వేసవి తీవ్రత మొదలైంది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా పగటిపూట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 12 నుంచి ఎండ తీవ్రత మరింత పెరగనున్నట్లు వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో 44 డిగ్రీల వరకు పగటి పూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని హెచ్చరిస్తున్నారు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోనూ 40-41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయని, ఈ నెల 22 వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు నల్గొండ జిల్లా ఘనపూర్‌లో అత్యధికంగా 41.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అయింది. తెలంగాణ వ్యాప్తంగా 27 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మంచిర్యాల, కుమరం భీం జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోటలో 41.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ధర్మపురి మండలం జైనాలో 41.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి, పెద్దపల్లి మండలం పాల్తెం, భోజన్నపేటలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామచంద్రాపురం

## సంస్థాగతంగా పార్టీ బలోపేతం



- అంకిత భావంతో పనిచేసే నేతలకు ప్రాధాన్యం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో రాంచందర్ రావు

2 లో..

## ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల విమర్శలు!

- ఆర్థిక స్థితి అస్తవ్యస్తంగా ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశాం
- మీరు రుణమాఫీ ఎలా చేశారో అన్నదాతలకు ఇంకా గుర్తుంది: తుమ్మల



2 లో..



## 1600 మంది ఆర్టిజన్లకు నోటీసులు

- 24 గంటల్లోగా విధుల్లో చేరకుంటే సర్వీసు నుంచి తొలగిస్తామంటూ జెన్‌కో హెచ్చరికలు
- సమస్యలు తీర్చిన తర్వాతే సమ్మె వీడుతామని ఆర్టిజన్ల స్పష్టీకరణ

2 లో..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 10:

సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్లతో ఇంధనశాఖ జరిపిన చర్చలు విఫలమయ్యాయి. ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ సతీశ్‌రెడ్డితో శుక్రవారం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్‌మిట్టల్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముందు గా సమ్మె వీడాలని, ఆ తర్వాత జేఏసీ డిమాండ్లపై అవసరమైన చర్యలు తీసుకుంటామని నవీన్ మిట్టల్ ప్రతిపాదించారు. సమస్యలను పరిష్కరించిన తర్వాతే తాము సమ్మెను విరమిస్తామంటూ సతీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో ఉన్న ఆర్టిజన్లకు జెన్‌కో

# ఎన్నికల్లో ప్రయోజనాల కోసమే మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)



సచిన్ పైలట్, శశిథరూర్, మీరాకుమార్, అంబికా సోనీ, ఆనంద్ శర్మ, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు సిద్దరామయ్య, రేవంత్ రెడ్డి, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను ఆమోదించేందుకు ఈనెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంపై సమావేశంలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. అన్ని రాజకీయ పార్టీల అగ్ర నాయకులతో మల్లికార్జున్ ఖర్గే ఈనెల 15న సమావేశమవుతారని, పార్లమెంటులోని సభా నాయకులతో సమావేశమై వ్యూహ రచన చేస్తారని సమావేశం నిర్ణయించింది. పార్లమెంటులో ఆ రెండు బిల్లులను వ్యతిరేకించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని తీర్మానించింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందడానికే కేంద్రం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తోందని, ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించడమేనని తప్పుబట్టింది. పార్లమెంట్, అసెంబ్లీల్లో సీట్లను 50 శాతం పెంచాలనే నిర్ణయం ఏ ప్రాతిపదికన తీసుకున్నారని ప్రశ్నించింది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు తాము అనుకూలమేనని, కానీ, ఎన్నికల సమయంలో నియోజకవర్గాల పునర్విభజనకు లింకు పెట్టి హడావుడిగా అమలు చేయడాన్నే తప్పుబడుతున్నామని కాంగ్రెస్ అగ్ర నాయకులు స్పష్టం చేశారు. ఇక్కడ సమస్య మహిళా రిజర్వేషన్ అమలు కాదని, ఎన్నికల ప్రక్రియ మధ్యలో ఉండగా అసెంబ్లీల్లో సీట్ల సంఖ్యను పెంచుతున్నామంటూ డీలిమిటేషన్ ప్రక్రియను రుద్దడాన్నే వ్యతిరేకిస్తున్నామని ఖర్గే, రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. సీట్ల సంఖ్యను 50 శాతం పెంచడం ద్వారా దక్షిణాదికే కాకుండా ఉత్తరాదికి, ఈశాన్యానికి కూడా నష్టమని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి చరణ్ జిత్ సింగ్ ఛన్నీ డీలిమిటేషన్ ప్రక్రియను తీవ్రంగా విమర్శించారు. లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టమని, ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాల కంటే తాము వెనకబడిపోతామని రేవంత్ రెడ్డి, సిద్దరామయ్య, శశిథరూర్ తదితరులు తప్పుబట్టారు. సీడబ్ల్యూసీ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఖర్గే మాట్లాడారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందని, ఇది ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ రెండు సవరణలూ దేశ ఎన్నికల వ్యవస్థపై గణనీయంగా ప్రభావం చూపిస్తాయన్నారు. ప్రతిపక్షాలతో కలిసి, చర్చించి, ఈ విషయంలో ఐకమత్యంగా ముందుకు వెళ్లాలని ప్రతిపాదించారు. పశ్చిమ బెంగాల్‌లో పోలింగ్ పూర్తయిన తర్వాత అంటే ఏప్రిల్ 29వ తేదీ తర్వాత అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, ఈ అంశంపై పూర్తిస్థాయిలో చర్చించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజుకు తాను, ప్రతిపక్ష నేతలు లేఖ రాశామని ఖర్గే వెల్లడించారు. తామంతా ఉమ్మడిగా విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కిందని, ఎన్నికల్లో ప్రయోజనమే పరమావధిగా సమావేశాల నిర్వహణకే మొగ్గు చూపిందని తప్పుబట్టారు. కాగా రాజ్యాంగంలో ఏయే సవరణలు చేపట్టనున్నారో తమకింత వరకూ సమాచారం లేదని సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలో 334ఏ పేరుతో 2023లో ప్రవేశపెట్టిన సవరణ ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లలో కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించారని ఆయన గుర్తు చేశారు. 2026లో జనగణన పూర్తి చేసి దాని ప్రకారం డీలిమిటేషన్ నిర్వహించాలని, 2029 ఎన్నికల్లో రెండింటినీ అమలు చేయాలని నిర్ణయించారని తెలిపారు. మరి ఇప్పుడు ఎందుకింత హడావిడిగా 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ ప్రక్రియను నిర్వహించాలని ఎందుకు చూస్తున్నారని నిలదీశారు. వెంటనే మహిళా రిజర్వేషన్ ప్రక్రియను అమలు చేయాలని తాము డిమాండ్ చేశామని, అయినా, ప్రభుత్వం తిరస్కరించిందని, జనగణన తర్వాతే అమలు చేస్తామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 334ఏ సవరణను పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించిందని, ఇప్పుడు దానికి భిన్నంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. "ఎన్నికల ప్రచారం మధ్యలో ప్రత్యేక సమావేశాలు హడావిడిగా నిర్ణయించాల్సిన అవసరం ఏమిటి? మరో 20 రోజులు ఎందుకు ఆగకూడదు? జన గణనతోపాటు కుల గణన చేయాలని మేం డిమాండ్ చేశాం. అప్పుడు, మోదీ మమ్మల్ని అర్బన్ నక్సలైట్లుగా అభివర్ణించారు. అదే మోదీ ఆ తర్వాత యూ టర్న్ తీసుకుని 2026లో జనగణనలో కులగణన కూడా నిర్వహించాలని నిర్ణయించారు" అని చెప్పారు. 2027లోనే జనగణన పూర్తవుతుందని సెన్సస్ కమిషనర్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

మహిళా రిజర్వేషన్‌కు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసి 15 లక్షల మంది మహిళలకు సాధికారికత కల్పించింది తామేనని గుర్తు చేశారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనం పొందడం, పశ్చిమా సియా ఘటనల నుంచి ప్రజల దృష్టి మళ్లించడం, విదేశాంగ నీతిలో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడం కోసమే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ విమర్శించింది.

## డీలిమిటేషన్‌తో అన్యాయం చేస్తే ప్రజా ఉద్యమాలు

న్యూఢిల్లీ: ఆర్థికంగా, రాజకీయంగా కొనసాగుతున్న వివక్షతో దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే గాయపడి ఉన్నాయని, డీలిమిటేషన్ పేరుతో రెచ్చగొట్టవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్డీయే చెబుతున్న మాదిరిగా 50 శాతం సీట్ల పెంపుతో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరం మరింతగా పెరిగి తీవ్ర అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అయినా, ముందుకెళ్లి సీట్ల పెంపును చేపడితే.. దక్షిణాదిన ప్రజల నుంచి రియాక్షన్ వస్తుందని, వివక్ష ఏర్పడి అది ఎక్కడికైనా దారి తీస్తుందని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు వివరణ కోరగా... ప్రజా ఉద్యమాలకు దారి తీస్తుందని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ విషయంలో కేంద్రం ముందుకు వెళితే.. నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న మాదిరిగా దీనిని కూడా వెనక్కి తీసుకోక తప్పదని హెచ్చరించారు. ద్రవిడులమని ఇప్పటికే చిన్నచూపు చూస్తున్నారని, రాజకీయంగానూ వివక్ష చూపుతున్నారని తెలిపారు. సీట్ల పెంపుతో దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న అంతరం ఇక ఏమాత్రం పెరగరాదని స్పష్టం చేశారు. ఢిల్లీలోని తన నివాసంలో శుక్రవారం రాత్రి మీడియా ప్రతినిధులతో సీఎం రేవంత్ ఇష్టాగోష్ఠిగా ముచ్చటించారు. సీడబ్ల్యూసీ భేటీలో చర్చకు వచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ.. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు, తెలంగాణకు జరిగే అన్యాయాన్ని వివరించానని, పార్టీ అధిష్ఠానం తన అభిప్రాయాలను నోట్ చేసుకుందని చెప్పారు. పునర్విభజనపై ఇండియా కూటమి పక్షాలతో చర్చించాలని సీడబ్ల్యూసీ భేటీలో నిర్ణయించినట్లు చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనతో పెద్ద రాష్ట్రాలు మరింత పెద్దగా, చిన్న రాష్ట్రాలు మరింత చిన్నగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు టాప్ 10 ప్రాధాన్యం ఉన్న శాఖల్లో కనీసం నాలుగైనా దక్షిణాదికి ఇచ్చిందని, ఉత్తరాదికి చెందిన వ్యక్తి ప్రధానిగా ఉంటే దక్షిణాదికి రాష్ట్రపతి పదవి ఇచ్చి సమతుల్యత పాటించిందని గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికకు బదులు దేశ ఆర్థిక వ్యవస్థలో దక్షిణాది రాష్ట్రాల వాటా ఆధారంగా సీట్ల పెంపును ఎందుకు చేపట్టకూడదని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఆర్థిక వ్యవస్థలో 40 శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదని, ఈ అంశాన్ని మెరిట్ లెక్కన తీసుకుని సీట్ల పెంపును చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతున్న దృష్ట్యా దక్షిణాదికి ఉండే మెరిట్ అంశాల అధారంగా సీట్ల పెంపును చేపట్టాలని సూచించారు. "జనాభాలో 2.5 శాతం ఉన్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణది 5 శాతం వాటా. యూపీ కేంద్రానికి చెల్లించే రూపాయికి తిరిగి రూ.3.50, మధ్యప్రదేశ్ రూ.2.50, బిహార్ రూ.4.50కి పైగా పొందుతుండగా, దక్షిణాది రాష్ట్రాలు 50 పైసలలోపే పొందుతున్నాయి. నైరుతి (సౌత్ వెస్ట్) రాష్ట్రాలు ఆర్థికంగా ఆధిపత్యం చెలాయిస్తే.. ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం రాజకీయంగా ఆధిపత్యం చెలాయిస్తున్నాయి" అని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న జనగణన ఆధారంగా డీలిమిటేషన్ చేపట్టాలని, తెలంగాణలో కులగణనను ఐదు నెలల్లో చేశామని, కేంద్రం తలచుకుంటే ఆరు నెలల్లో పూర్తి చేస్తుందని, వచ్చే 2027 మార్చి వరకు జనగణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత 12 నెలల్లో డీలిమిటేషన్ పూర్తి చేసి, మహిళా రిజర్వేషన్లపై ముందుకెళ్లవచ్చని అభిప్రాయపడ్డారు. "కేరళ, యూపీ మధ్య లోక్‌సభ సీట్ల అంతరం ఇప్పుడు 60. ఎన్డీయే చెబుతున్న మాదిరిగా 50 శాతం సీట్ల పెంపు జరిగితే సీట్ల తేడా 90కి పెరుగుతుంది. ఇదే శాతాల పరంగా చూస్తే 100 నుంచి 150కి పెరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాల అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయి. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీట్లు సరిపోతాయి. డీలిమిటేషన్‌తో దక్షిణాదిలో సీట్లు 130 నుంచి 195 అయితే.. ఉత్తరాదిలో మొత్తం 600 సీట్ల వరకు ఉంటాయి" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ పార్టీల సమస్య కాదని, ప్రాంతాలు, చిన్న రాష్ట్రాల ప్రజల సమస్యగా చూడాలని వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ జరిగితే ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఇప్పుడున్న అంతరం అలాగే ఉండేలా చూడాలన్నారు. కొన్ని ప్రాంతీయ పార్టీలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకించట్లేదంటే ఆయా పార్టీలు సరెండర్ అయ్యాయేమోనని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌పైనా డీలిమిటేషన్ ప్రభావం ఉంటుందని, కానీ, రాజకీయ కారణాలతో అక్కడి పార్టీలు సైలెంట్‌గా ఉన్నాయేమోనని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఎన్డీయే ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదని, ఎజెండాను కూడా విపక్షాలకు చెప్పలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "మహిళా రిజర్వేషన్లు కాంగ్రెస్ బ్రెయిన్ చైల్డ్. యూపీఏ హయాంలోనే ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

# ఓర్వలేకే విమర్శలు!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 10: తమది రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేసే ప్రభుత్వం అని, వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి నిర్ణయాలు తీసుకుంటున్నామని వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి 2 లక్షల లోపు ఉన్న పంట రుణాలను మాఫీ చేశామని, తద్వారా చేసి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. ఎన్నో రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికీ ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోలేకపోయాయన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు ఏ విధంగా రుణమాఫీ చేసిందనేది రైతులకు ఇంకా గుర్తుందని ఎద్దేవా చేశారు. రైతులకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయోజనాలను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. బీఆర్ఎస్ నేతల విమర్శలు పూర్తిగా అర్థరహితమైనవని.. ప్రభుత్వాన్ని మెచ్చుకోకపోయినా పర్వాలేదు గానీ విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈమేరక ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ 2014లో అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉందని, అయినప్పటికీ రూ.లక్ష వరకు రుణమాఫీని ఒకేసారి చేయలేక పోయారని అన్నారు. ఫలితంగా రైతులకు రుణమాఫీ కాకపోగా.. రూ. 2,630 కోట్ల వడ్డీ భారం పడిందన్నారు. అయినప్పటికీ రైతులు నమ్మి రెండోసారి అధికారం అప్పగిస్తే 2018-23 వరకు అధికారంలో ఉండి మరోసారి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారని విమర్శించారు. 2018లో లక్ష వరకు పంట రుణమాఫీ చేస్తామని చెప్పి, దానిని దశలవారీగా అమలు చేయడం ద్వారా రూ. 8,515 కోట్ల వడ్డీభారం పడటంతో పాటు, రూ. 8,379 కోట్లు పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. అంతేకాకుండా రూ. 1,419 కోట్ల నిధులు ఖాతాలు సరిగ్గా లేనందున వెనక్కి వెళ్లిపోయాయని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు రైతులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం కపటత్వానికి నిదర్శమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

# 1600 మంది ఆర్టిజన్లకు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులు ఇవ్వడం ప్రారంభించింది. శుక్రవారం ఒక్కరోజే 1600 మంది కార్మికులకు నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందిన 24 గంటల్లోగా విధుల్లో చేరని పక్షంలో సర్వీసుల నుంచి తొలగిస్తామని జెన్‌కో ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. కాగా, హైదరాబాద్, విద్యుత్ సౌధ వంటి చోట్ల పనిచేస్తున్న ఆర్టిజన్లు సమ్మెలో లేరు.

## ఆర్టిజన్లపై కఠిన చర్యలు వద్దు: కూనంనేని

సమ్మెలో ఉన్న అర్టిజన్లపై ఎస్మా, డిస్మిస్, మెమో లాంటి బెదరింపు ధోరణితో ఇబ్బందులకు గురి చేయవద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. కార్మికుల న్యాయపరమైన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం పట్టింపులకు పోకుండా వారి డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

# రేపటి నుంచి భానుడి భగభగ

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి చెందిన రైతు పులి సత్యనారాయణ(59) శుక్రవారం వడదెబ్బతో మృతి చెందాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బరిగల శోభ(50) శుక్రవారం సీడ్ వరిలో బెరుకులు తీయడానికి వెళ్లి వడదెబ్బతో మృతి చెందింది.




# సంధిపై సందిగ్ధం..

న్యూఢిల్లీ: చర్చలపై అస్థిరత ఇంకా కొనసాగుతున్నది. అధికారిక ప్రతినిధి బృందం టెహ్రాన్ నుంచి బయల్దేరినట్లు వచ్చిన వార్తలను ఇరాన్ ఖండించింది. లెబనాన్‌లో ఇజ్రాయెలీ దాడుల నిలిపివేయాలన్న షరతుపైనే చర్చల్లో తాము పాల్గొనే అంశం ఆధారపడి ఉంటుందని ఇరాన్ స్పష్టం చేసింది. తమ షరతులను నెరవేర్చే వరకు చర్చల్లో పాల్గొనబోమని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బఖర్ ఘలీబాఫ్ శుక్రవారం స్పష్టం చేశారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ, స్తంభింపచేసిన తమ ఆస్తుల విడుదల ముందుగా జరగాలని ఆయన తెలిపారు. ముందుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చర్చలు ముందుకు కదలవని ఆయన స్పష్టం చేశారు. పక్షాల మధ్య పరస్పరం అంగీకారం కుదిరిన రెండు చర్యలు ఇంకా అమలు కాలేదు. అవి లెబనాన్‌లో కాల్పుల విరమణ, చర్చలు ప్రారంభం కావడానికి ముందే ఇరాన్‌కు చెందిన స్తంభింపచేసిన ఆస్తులను విడుదల చేయడం అని ఆయన పేర్కొన్నారు. చర్చలు ప్రారంభం కావడానికి ముందే ఈ రెండు డిమాండ్లను అమలు చేయాలని ఆయన చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెలీ దాడులను నిలువరించి కాల్పుల విరమణలో లెబనాన్ కూడా భాగమేనని ఒప్పుకుంటూ తాను ఇచ్చిన హామీలకు అమెరికా కట్టుబడి ఉండాలని ఇరాన్ మంత్రి అరాగ్చీ స్పష్టం చేశారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగితే విస్తృత కాల్పుల విరమణ ఒప్పందాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

## అమెరికాతో ఆటలొద్దు : వాన్స్

ఇరాన్‌తో శాంతి చర్చలు ప్రారంభించే లక్ష్యంతో ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న ఉపాధ్యక్షుడు వాన్స్ శుక్రవారం పాకిస్థాన్ బయల్దేరారు. కీలక దౌత్యఘట్టం ఫలప్రదం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మాతో ఆడుకోవాలని చూస్తే చర్చల బృందం అంత సుముఖంగా లేదని వారికి తెలుస్తుంది అని ఇరాన్‌ని ఉద్దేశించి ఆయన హెచ్చరించారు. అధ్యక్షుడు చెప్పినట్లుగా ఇరానీయులు చిత్తశుద్ధితో చర్చలకు సిద్ధంగా ఉంటే మేము తప్పకుండా మా చేయి చాపుతాము. ఒకవేళ వారు సిద్ధంగా లేకపోతే చర్చల బృందం అంత సానుకూలంగా లేదని వారు గ్రహిస్తారు. మేము సానుకూల చర్చలు జరపడానికి ప్రయత్నిస్తున్నాము అని వాన్స్ చెప్పారు. ఇస్లామాబాద్‌లో రెండు దేశాల ప్రతినిధులు వేర్వేరు గదుల్లో కూర్చుంటారు. వారి ప్రతిపాదనలను మధ్యవర్తుల ద్వారా మార్పిడి చేసుకుంటారు. అమెరికా ప్రతినిధి బృందంలో వాన్స్‌తోపాటు ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్, సీనియర్ సలహాదారు జారెడ్ కుష్నర్ ఉంటారని అధికారులు తెలిపారు. అయితే ఇరాన్ ప్రాతినిధ్యంపై ఇప్పటికీ అస్పష్టత కొనసాగుతున్నది. ఇప్పటికే ఇస్లామాబాద్‌కు ఒక ప్రతినిధి బృందం బయల్దేరి వెళ్లిందని కొన్ని అంతర్జాతీయ పత్రికలు వెల్లడిస్తుండగా వీటిని ఇరాన్ అధికార అధికారులు తోసిపుచ్చారు. చర్చలు ఏర్పాటు చేసిన సమయం, సాధ్యాసాధ్యాలపై ఇరాన్ కూడా కొన్ని అనుమానాలు వ్యక్తం చేసింది. లెబనాన్‌లో జరుగుతున్న పరిణామాలు, అక్కడ ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెలీ సైనిక కార్యకలాపాలకు ఇక్కడి చర్చలకు ఇరాన్ లంకె పెడుతున్నది. లెబనాన్‌లో ఇజ్రాయెలీ దాడులు ఆగితేనే ఇస్లామాబాద్‌లో దౌత్యపరమైన పురోగతి ఉంటుందని ఇరాన్ పట్టుపడుతున్నది. దీంతో అమెరికా-ఇరాన్ చర్చలకు పీటముడి పడుతున్నది. కాల్పుల విరమణ హామీలను ముఖ్యంగా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడుల నిలిపివేతను అమలుచేసే వరకు చర్చలను నిలిపివేయాలని ఇరాన్ అధికారిక మీడియా సూచించింది. లెబనాన్‌లో కాల్పుల విరమణ అమలయ్యే వరకు అమెరికాతో శాంతి చర్చలు జరిపేందుకు హాజరయ్యే ఉద్దేశమేదీ తమకు లేదని ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీకి ఓ అధికారి స్పష్టం చేశారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ సహా సీనియర్ నాయకులు ఎవరూ చర్చల కోసం బయల్దేరి వెళ్లలేదని ఇరాన్ అధికారులు నొక్కి చెప్పారు. అయితే శాంతి చర్చలకు లెబనాన్‌ను ఇరాన్ ముడిపెట్టడాన్ని ఇజ్రాయెల్ తిరస్కరిస్తున్నది.

# జస్టిస్ యశ్వంత్‌వర్మ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: తన నివాసంలో భారీ ఎత్తున కాలిపోయిన నోట్లకట్టలు బయటపడిన ఘటనలో అభిశంసనను ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్‌వర్మ ఎట్టకేలకు రాజీనామా చేశారు. ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న యశ్వంత్‌వర్మ.. రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపించారు. ఏప్రిల్ 9వ తేదీతో ఉన్న ఈ లేఖలో.. 'న్యాయమూర్తిగా ఇన్నాళ్లు సేవలందించటం నాకు ఎంతో గౌరవనీయమైన విషయం. ప్రస్తుతం తీవ్రమైన ఆవేదనతో రాజీనామా చేస్తున్నా. ఇందుకు గల కారణాలు చెప్పి మీకు ఇబ్బంది కలిగించదల్చుకోలేదు' అని ఆయన పేర్కొన్నారు. ఈ రాజీనామాతో యశ్వంత్‌వర్మ అభిశంసనకు కొనసాగుతున్న ప్రక్రియ వీగిపోనుంది. ప్రస్తుతం ముగ్గురు సభ్యుల కమిటీ.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతోంది. వాదనలు వినిపించటానికి ఈ కమిటీ.. జస్టిస్ వర్మకు శుక్రవారం నుంచి 4రోజుల పాటు సమయం ఇచ్చింది. ఈ వాదనలకు ఒక రోజు ముందే ఆయన రాజీనామా చేయటం గమనార్హం. కాగా, న్యాయమూర్తుల రాజీనామాకు ఆమోదం అవసరం లేదు. రాజీనామా చేస్తూ లేఖ రాస్తే సరిపోతుంది. గత ఏడాది మార్చి 14వ తేదీన.. అప్పట్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలోని స్టోర్‌రూంలో రాత్రి 11.35 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. అక్కడికి వెళ్లిన అగ్నిమాపక సిబ్బందికి మంటల్లో కాలిపోయిన నోట్ల కట్టలు కనిపించాయి. ఈ విషయం మీడియా ద్వారా బయటకు వచ్చి తీవ్ర సంచలనం సృష్టించింది. దీనిపై దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి లేఖ రాశారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణల్ని జస్టిస్ యశ్వంత్‌వర్మ ఖండించారు. తమ ఇంటి స్టోర్‌రూంలో కాలిపోయిన నోట్లకట్టలను తానుగానీ, తన కుటుంబసభ్యులుగానీ పెట్టలేదని, వాటితో తమకు సంబంధం లేదన్నారు. దీంతో సీజేఐ అంతర్గత విచారణకు ఆదేశించారు. తర్వాత ముగ్గురు సభ్యులతో ఒక విచారణ కమిటీని నియమించారు. గతంలో అలహాబాద్ హైకోర్టు నుంచి బదిలీపై ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన యశ్వంత్‌వర్మను మార్చి 28వ తేదీన తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపించారు. దీనిపై అక్కడి న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. యశ్వంత్‌వర్మకు న్యాయపరమైన విధులు ఏవీ అప్పగించవద్దంటూ.. అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సుప్రీంకోర్టు సూచించింది. మే 3వ తేదీన యశ్వంత్‌వర్మపై ఉన్న అవినీతి ఆరోపణలు వాస్తవమేనని విచారణ కమిటీ తేల్చింది. రాజీనామా చేయాలని సీజేఐ ఆదేశించినా యశ్వంత్‌వర్మ అందుకు సిద్ధపడలేదు. దీంతో ఆయనను అభిశంసన ద్వారా తొలగించాలని రాష్ట్రపతికి, ప్రధానికి సీజేఐ లేఖ రాశారు. ఈ నేపథ్యంలో, విచారణ కమిటీ నివేదికలో వాస్తవాలు లేవని, ఆ నివేదికను రద్దు చేయాలని కోరుతూ యశ్వంత్‌వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించాలని కోరుతూ పలు పార్టీలు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ గతేడాది ఆగస్టు 12న ఆమోదించారు. ఈ మేరకు, ముగ్గురు సభ్యులతో ఓ విచారణ కమిటీని నియమించారు. ఈ కమిటీ నియామకాన్ని సవాల్ చేస్తూ వర్మ తిరిగి సుప్రీంకోర్టులో కేసు వేశారు. కోర్టు ఈసారి కూడా ఆయన అభ్యర్థనను అంగీకరించలేదు. కమిటీ వాదనలు వినే ప్రక్రియను కొనసాగిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయితే యశ్వంత్‌వర్మ.. అభిశంసనకు గురై పదవిని వీడాల్సి వచ్చేది. ఈలోపే ఆయన రాజీనామా చేశారు. గతంలో సుప్రీంకోర్టు జడ్జి వి రామస్వామి, కోల్‌కతా హైకోర్టు జడ్జి సౌమిత్రసేన్ కూడా అభిశంసన తీర్మానం ఎదుర్కొంటున్న తరుణంలో పదవికి రాజీనామా చేశారు. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లు కాగా యశ్వంత్‌వర్మ వయస్సు 57 ఏళ్లు. యశ్వంత్‌వర్మ 1992లో న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించారు. 2014లో అలహాబాద్ హైకోర్టు అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2016లో శాశ్వత జడ్జిగా ప్రమాణం చేశారు. 2021లో ఢిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఒక సిట్టింగ్ జడ్జి పట్ల జరిగిన అనుచిత వ్యవహారాన్ని చరిత్ర కచ్చితంగా రికార్డు చేస్తుందన్న ఆశాభావంతో రాజీనామా చేస్తున్నానని జస్టిస్ యశ్వంత్‌వర్మ పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నియమించిన విచారణ కమిటీకి ఈ మేరకు 13 పేజీల లేఖను శుక్రవారం పంపించారు. తన అధికారిక నివాసంలోని స్టోర్‌రూంలో కాలిపోయిన నోట్ల కట్టలు బయటపడిన సమయంలో తాను కుటుంబంతోపాటు విహారయాత్రలో భాగంగా ఓ అటవీప్రాంతంలో ఉన్నానని, జరిగిన ఘటన గురించి తనకు కొన్ని గంటల తర్వాత తెలిసిందని ఆయన పేర్కొన్నారు. నివాసానికి బయట స్టోర్‌రూం విడిగా ఉంటుందని, దానిని తన సహాయకసిబ్బంది వినియోగించుకునేవారని, దాని తాళం చెవి కూడా తన వద్ద ఉండేది కాదన్నారు.

## లెబనాన్‌పై బాంబుల వర్షం మళ్లీ విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించనప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వెనక్కి తగ్గడం లేదు. దక్షిణ లెబనాన్‌లోని పట్టణాలపై శుక్రవారం మళ్లీ ఇజ్రాయెల్ భీకర దాడులకు దిగినట్టు లెబనాన్ ఆరోపించింది. దీంతో ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దు పొడువునా ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ దాడులకు ప్రతీకారంగా హెజ్బొల్లా ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు జరిపింది. ఇజ్రాయెల్ పౌరులు నివసించే మిస్గావ్‌పై రాకెట్ దాడి చేసినట్లు ఇరాన్ మద్దతున్న హెజ్బొల్లా ప్రకటించింది. లెబనాన్, దేశ ప్రజల ఆత్మరక్షణ కోసం ఈ దాడులు జరిపినట్లు హెజ్బొల్లా వర్ణించింది.



# సంస్థాగతంగా పార్టీ బలోపేతం


న్యూఢిల్లీ: తెలంగాణలో భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా బలోపేతం అవుతోందని, జీహెచ్ఎంసీ ఎన్నికలకు పార్టీ పూర్తి సిద్ధంగా ఉందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు శుక్రవారం ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి వివరించారు. దీనదయాళ్ పేరిట విస్తృత స్థాయిలో చేపట్టిన శిక్షణ తరగతుల గురించి వివరించినప్పుడు పార్టీ నేతలు ఆయన్ను ప్రశంసించారు. సీనియర్ నేతల్లో అంకిత భావంతో పనిచేస్తున్న వారిని కమిటీల్లో నియమించి పార్టీని క్రియాశీలంగా మార్చినట్లు ఆయన వివరించారు. వివిధ రాష్ట్రాల్లో పార్టీ పనితీరును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో రాంచందర్ రావు పాల్గొన్నారు. త్వరలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ జరుగుతున్నందువల్ల ఈ సవరణకు సంబంధించి పార్టీ నేతలకు పూర్తి అవగాహన కల్పించాలని నిర్ణయించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్రం ప్రవేశపెట్టనున్న నారీ శక్తి వందన అధినియమ్‌పై మహిళల్లో పెద్ద ఎత్తున చైతన్యం కలిగించేందుకు కార్యక్రమాలను రూపొందించాలని నబీన్ సూచించారు. సమావేశంలో బీజేపీ జాతీయ సంఘటనా ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యటనలో రాజకీయాలు ఏమీ చర్చించలేదని రాంచందర్ రావు తెలిపారు.



# దివ్యాంగుల పెన్షన్ పెంపుపై సర్కారీ కదలిక!

### - సెర్ప్ సీఈఓకు హైదరాబాద్ కలెక్టర్ సిఫార్సు
### - 'వాయిస్ ఆఫ్ ది పీపుల్' (వి.ఒ.టీ.పి.ఏ) వినతిపై సానుకూల స్పందన

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ) : రాష్ట్రంలోని దివ్యాంగులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ. 6,000 'చేయూత' పెన్షన్ అమలు ప్రక్రియలో కీలక మలుపు చోటుచేసుకుంది. పెంచిన పెన్షన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 'వాయిస్ ఆఫ్ ది పీపుల్' (వి.ఒ.టీ.పి.ఎ) వ్యవస్థాపకులు ఖాజీ మిస్బా అహ్మద్ సుదీర్ఘకాలంగా చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలితాన్ని ఇస్తోంది. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఐ.ఏ.ఎస్., తదుపరి చర్యల కోసం తెలంగాణ సెర్ప్ (ఎస్ ఈ ఆర్ పి) సీఈఓకు అధికారిక లేఖ (ఎల్ ఆర్ నెం.సి 5/570/2026) రాశారు. నగరంలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వి.ఒ.టీ.పి.ఎ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పెరుగుతున్న జీవన వ్యయం, అత్యధిక వైద్య ఖర్చుల దృష్ట్యా పెన్షన్ పెంపు అత్యవసరమని వారు కోరారు. దీనిపై


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

స్పందించిన కలెక్టర్, దివ్యాంగుల గోడును వివరిస్తూ రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదించారు.

ప్రధానంగా లేవనెత్తిన అంశాలు : అధికారిక జీవో: రూ. 6,000 పెన్షన్ పంపిణీకి సంబంధించి స్పష్టమైన తేదీతో తక్షణమే అధికారిక ప్రకటన వెలువరించాలి

నిధుల విడుదల: పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సమన్వయంతో పెన్షన్ నిధులను వెంటనే కేటాయించాలి. బకాయిల చెల్లింపు: ప్రభుత్వం హామీ ఇచ్చిన నాటి నుండి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను దివ్యాంగులకు అందజేయాలి. జిల్లా అత్యున్నత అధికారి స్వయంగా స్పందించి, రాష్ట్ర అధికారులకు సిఫార్సు చేయడంతో దివ్యాంగుల సంఘాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ ఏప్రిల్ 10 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో నవయుగ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శుక్రవారం సమావేశమై నూతన కమిటీ ఎన్నుకున్నారు.

**నవయుగ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ**

గౌరవ అధ్యక్షులు బొమ్మ అనిల్ కుమార్ గౌరవ సలహాదారులు ఊదరి రమేష్ అధ్యక్షులుగా బొమ్మ బిక్షమయ్య ఉపాధ్యక్షులుగా వడ్డేపల్లి రాజు చీమకండ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ కోశాధికారి చీమర్ల లింగస్వామి సాంస్కృతిక కార్యదర్శి వడ్డేపల్లి రామకృష్ణ బొమ్మ యాదయ్య కార్యవర్గ సభ్యులు బొమ్మ సాలయ్య కుంటి గణేష్ చింతకింది రమేష్ ఏచూరి అనిల్ వడ్డేపల్లి పరమేష్ బొమ్మ మల్లేష్ బొమ్మ రాములు బొమ్మ వంశీ కుంటి శంకర్ బొమ్మ మల్లేష్ కుల పెద్దలు ఏచూరి నరసింహ కుంటి పాపయ్య కుంటి యాదయ్య బొమ్మ యాదయ్య బొమ్మ లక్ష్మయ్య వడ్డేపల్లి రాములు వడ్డేపల్లి పెంటయ్య బొమ్మ కిష్టయ్య వీరి సమక్షంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు.

## చౌటుప్పల్ లోలిఓపెన్ ఫ్లై ఓవర్ ని నిర్మించాలి

**బూర్గు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు**

చౌటుప్పల్ ఏప్రిల్ 10 వార్తా వేదిక సూర్య





చౌటుప్పల్ హైవే విస్తరణలో భాగంగా చౌటుప్పల్ బస్టాండు ఎదురుగా ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని వేయాలని. చౌటుప్పల్ చెరువు అలుగునీరు సాఫీగా వెళ్లే విధంగా హైవేకి రెండవ వైపు ఉన్న అండర్ డ్రైనేజీ లో కి పైప్ లైన్ ద్వారా కలిపి చెరువు నిండినప్పుడు, చెరువు కట్టకు, కాలనీవాసులకు ,హైవే రోడ్డు పైకి ,షాపుల్లోకి, నీరు రావడం జరుగుతుంది. కావున రెండవ వైపు ఉన్నటువంటి డ్రైనేజీకి పైపులైన్ కలపాల్సిందిగా కోరారు. హైవే రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేసి, రోడ్డుకు ప్రజలు అటువైపుకు వెళ్లే విధంగా తాత్కాలికంగా వెసులుబాటు కలిగించాలని కోరారు. రోడ్డుకు రెండవ వైపు ప్రభుత్వం ఆసుపత్రి, కూరగాయల మార్కెట్, స్కూల్స్, ఉండడంవల్ల ప్రయాణికులు ,ప్రజలు, అటువైపు వెళ్లాలంటే చాలా దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, కావున రోడ్డు త్వరగా పూర్తిచేసి తాత్కాలిక రోడ్డు దాటే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆదిమూలన నందీశ్వర్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, జంగయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## లక్ష్మీగూడలో 'హిందూ సమ్మేళనం'.. ఆడికే మహేందర్‌కు ఆహ్వానం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ) :



లక్ష్మీగూడలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న 'హిందూ సమ్మేళనం' కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ ఆడికే మహేందర్ కి ఆహ్వానం అందింది. శుక్రవారం హిందూ సమ్మేళన ప్రతినిధుల బృందం ఆయనను కలిసి అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. హిందూ ధర్మ ప్రచారం, సామాజిక ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో శనివారం 18 వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఈ భారీ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తిభావంతో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విజయవంతం చేయాలని మహేందర్ ని కోరారు. ఆహ్వానం అందిన అనంతరం మహేందర్ మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ బృందంలో పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో ఘరానా దొంగ అరెస్ట్..

### 5.20 లక్షల సొత్తు రికవరీ!

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ) :

తలుపులు తెరిచి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్రాష్ట్ర దొంగను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ. 5.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఖరీదైన ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ ఐపీఎస్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 5వ తేదీన మైలార్‌దేవ్‌పల్లికి చెందిన సిరంగి బుచ్చయ్య అనే వ్యక్తి ఇంట్లోకి అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తి చొరబడి బంగారం, నగదు దోచుకెళ్లాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన షేక్ షబ్బీర్ (24)గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వృత్తిరీత్యా కార్ మెకానిక్ అయిన షబ్బీర్, జల్సాలకు అలవాటు పడి దొంగగా మారాడు. పగలు రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో తలుపులు సరిగ్గా వేయని ఇళ్లను టార్గెట్ చేసేవాడు. చోరీ చేసిన సొత్తును తక్కువ ధరకే అమ్మేసి విలాసవంతమైన జీవితం గడపడం ఇతని అలవాటు. గతంలో ఇతనిపై గుంటూరు జిల్లాలోని నగరంపాలెం, లాలాపేట స్టేషన్లలో పలు కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు: బంగారం: సుమారు 36 గ్రాముల బంగారు ఆభరణాలు (ఉంగరాలు, వంకీ, పుస్తెల తాడు),ఒక




ఐఫోన్ (ఐఫోన్), ఒక ఒప్పో (ఒప్పో) మొబైల్, సుమారు □5,20,000/- .స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన చంద్రాయణగుట్ట ఏసీపీ ఎ. సుధాకర్, మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, డీఐ మక్సూద్ అలీ, డీఎస్ఐ ఎస్.వి. రమణ మరియు క్రైమ్ సిబ్బందిని డీసీపీ అభినందించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.




## సిసి రోడ్ పనులను పర్వేక్షించిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, ఎప్రిల్ 10(వార్త వేదిక సూర్య)

మోండా మార్కెట్ డివిజన్ మారుతి విధిలో జరుగుతున్న సిసి రోడ్ పనులను శుక్రవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పర్వేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు

# విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల సమ్మె.. సిఐటియు మద్దతు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ) :

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు. విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టిన ఈ సిబ్బందికి సిఐటియు పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ, ఆర్టిసన్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఉద్యోగులకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతూ వారు ఆందోళన చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో సమ్మె చేపట్టారు. విద్యార్హతల ఆధారంగా ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని, పాత ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, 2016 డిసెంబర్‌కు ముందు పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులను ఆర్టిసన్‌లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే పీస్ రేట్ కార్మికులకు జీఓ నెం.11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించడంతో పాటు 2026 పీఆర్సీ వేతన సవరణను తక్షణమే అమలు చేయాలని కోరుతున్నారు. ఒకే సంస్థలో పని చేస్తున్నప్పటికీ వేర్వేరు విధానాలు అమలు చేయడం అన్యాయమని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలిగించడం తమ ఉద్దేశం కాదని, యాజమాన్యం మరియు ప్రభుత్వం స్పందించకపోవడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యుత్ సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అరుణ్ నాయక్, వెంకటయ్య, ఆర్టిసన్ కార్మికుల నాయకులు రాజు, ఎన్. స్వామి, సీతారాం, కాజా భాష తదితరులు పాల్గొన్నారు

## బొడ్డుపల్లి యాదయ్య మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం తాటికొల్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు . శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో యాదయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పొట్ట మురళి,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ,తదితరులు ఉన్నారు

## రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణ కార్మికులకు బీమా కార్డుల పంపిణీ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికులకు సిఐటియు (బీసీడబ్ల్యూఎఫ్) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి బీమా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ బీమా కార్డు ద్వారా కార్మిక కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని తెలిపారు. వివాహం, ప్రసూతి సందర్భాల్లో రూ. 30,000, సహజ మరణానికి రూ. 2 లక్షలు, అంగవైకల్యానికి రూ. 3 నుంచి 4 లక్షలు, ప్రమాద మరణానికి రూ. 10 లక్షల వరకు సహాయం అందుతుందని వివరించారు. బీమా కార్డును ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా పునరుద్ధరించుకోవాలని, పునరుద్ధరణలో ఉన్నప్పుడే ఈ



ప్రయోజనాలు పొందగలరని పేర్కొన్నారు. 18 నుండి 58 సంవత్సరాల మధ్య వయస్సు గల కార్మికులు అందరూ ఈ కార్డు పొందాలని పిలుపునిచ్చారు. సిఐటియు సంస్థ ఎల్లప్పుడూ కార్మికుల హక్కుల కోసం పోరాడే సంఘమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీడబ్ల్యూఎఫ్ బుద్వేల్ యూనియన్ ఉపాధ్యక్షులు రంగస్వామి, కాత్రావత్ కవిత, అంజి, శివ వెంకటేష్, బంటు కృష్ణ, రాము, మదనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఉద్యోగాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల్ల ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోస పూరిత మాటలు మానుకోవాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య )

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదును తిప్పర్తి మండలం దుప్పలపల్లి, అంతయ్య గూడెం గ్రామాల్లో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఏట రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, నేడు హామీలు అమలు చేయకుండా ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని, అబద్ధాలు చెప్పి అక్కడ ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ద్వారా కొన్ని ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి జాబు క్యాలెండర్




ప్రకారం ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులని మోసం చేసి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ఉద్యోగాలను భర్తీ చేయకుండా రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే గద్దె దిగాలి. ఉద్యోగులపై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలి. తెలంగాణలో ఉద్యోగాల భర్తీ మీద దృష్టి పెట్టక ఇక్కడ ఆదాయాన్ని ఇతర రాష్ట్రాల్లో యాడ్స్ రూపేనా ప్రజల కష్టార్జితాన్ని దుబారా ఖర్చు చేస్తున్నారు. వెంటనే ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిటిని భర్తీ చేయాలి లేనియెడల నిరుద్యోగులంతా ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పోకల శశిధర్ నాయకులు సోమనబోయిన రాజేష్, కన్నెబోయిన శంకర్, మైల సైదులు, దొంగరి అచ్యుత్,గుర్రాల విగ్నేష్,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాల్లో ధనాధన్ కొనుగోళ్లు..!

## రేవంతన్న మార్క్ పాలనతో రైతు ఇంట వెలుగులు...!!

## బోనస్‌తో రైతులకు 'ఆసరా'..!!

## రేవంతన్నతోనే సాధ్యం రైతుకు 'భరోసా'

## నేనావత్ బాలు నాయక్



దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ):-
పిఏ పల్లి మండలంలోని అంగడిపేట ఎ రోడ్డు వద్ద మరియు పిఏ పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు పిఏ పల్లి మరియు పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ):-
దేవరకొండ మండలం లోని గన్యా నాయక్ తండా గ్రామం లోని సీతారాం తండా కి చెందిన కొర్ర కిషన్ నాయక్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఈ సందర్భంగా పేదింటి ఆడబిడ్డకి వివాహ వేడుకకు 50,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట పార్టీ నాయకులూ , కార్యకర్తలు ఉన్నారు

## నోచ్ లాబ్స్‌లో జరిగిన ప్రమాద ఘటనపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమీక్షించారు

నల్గొండ టౌన్ ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య)




ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పులిజాల నర్సింహా మృతి బాధాకరం

### -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్తా వేదిక సూర్య ):-



దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ పులిజాల జానీ తండ్రి పులిజాల నర్సింహా మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు . శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో నర్సింహా మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింహా మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు. నర్సింహా ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, కౌన్సిలర్ పొట్ట మధు, పగిడిమర్రి సతీష్,పగిడిమర్రి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## నోష్ ల్యాబ్ ఫార్మా కంపెనీపై చర్య తీసుకోవాలి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య )
నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో కార్మికులకు భద్రత కల్పించని నోష్ ల్యాబ్ ఫార్మా కంపెనీ పై చర్య తీసుకోవాలని, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఎం మోతిలాల్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న నోష్ ల్యాబ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి. సరైన భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో అగ్నిప్రమాదం జరిగే కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగిన ఎటువంటి భద్రత కల్పించలేదు. అధికారులు కూడా ఫార్మా కంపెనీలో ప్రమాదాలు జరుగుతున్నప్పుడు మాత్రమే హడావిడి చేసి తరువాత ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనివలన అమాయక కార్మికుల ప్రాణాలు పోయి వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున వెంటనే అధికారులు స్పందించి నోష్ ల్యాబ్ పై చర్య తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ నాయకులు ఎన్ నాగయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ ఉద్యోగులకు ఏ పి య స్ ఇ బి సర్వీస్ రూల్స్ అమలు




### -2026 వేతన సవరణ అమలు చేయాలి

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ):-
ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపడుతూ విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను అమలు చేయాలి. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ ఉద్యోగులకు ఏ పి య స్ ఇ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణంలో కరెంటు డి ఇ కార్యాలయం వద్ద నిర్వహించిన విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ ఉద్యోగుల సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 వేతన సవరణ అమలు చేయాలి ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపడుతూ విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను అమలు చేయాలి ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## ఆయుర్వేద, యునాని, హోమియోపతి పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య )
ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద, యునాని, హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బయట తినుబండారాలను తగ్గించి, శుభ్రమైన మరియు పోషకాహారం, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు.నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని , వైద్య వృత్తిలో ఉ న్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.అలాగే గతంలో క్యాన్సర్, ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోయేవారని, ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. అయితే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యార్థులు నిత్యం




వ్యాయామం, యోగా, జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి, వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని,డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్ ,తదితరులు, హాజరయ్యారు.



## నల్గొండ లో సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు BRTU తరపున సంపూర్ణ మద్దతు తెలియజేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 10 (వార్తవేదిక సూర్య)
ఈ సందర్భంగా సిలివేరు ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని, ఆర్టిజన్ ల అర్హతను బట్టి ~ూ~ూజుదీ సర్వీస్ రూల్స్ ప్రకారం కన్వర్షన్ చేసి క్రమబద్ధీకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దీ~ఖ నల్గొండ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, ఆర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ):-



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకటస్వామి,యువ నేత నేనావత్ అభిలాష్ నాయక్,జాతీయ లీగల్ సెల్ కన్వీనర్ అక్బర్ అన్న గార్లు సూచనల మేరకు గురువారం దేవరకొండ నియోజకవర్గంకొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ సేవా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు పసుపులేటి శివ, గుండాల రాజేష్ యాదవ్, కుంచాల నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పులిజాల నర్సింహా మృతి బాధాకరం

### బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణం లోని 13 వ వార్డ్ కౌన్సిలర్ పులిజాల జానీ తండ్రి పులిజాల నర్సింహా మృతి చాల బాధాకరం అని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్ అన్నారు శుక్రవారం వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట పార్టీ నాయకులూ తదితరులు పాల్గొన్నారు

## పులిజాల నర్సింహా భౌతిక కాయనికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య):-





దేవరకొండ పట్టణంలోని పాత రామాలయం కాలనీకి చెందిన పులిజాల నర్సింహా మరణించిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ పట్టణంలోని వారి స్వగృహంలో పులిజాల నర్సింహా గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌వారితో పాటు మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ నవీద్,మాజీ కౌన్సిలర్ ఆదిత్య, ఇలియాస్,మైనార్టీ నాయకులు అజీమోద్దిన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాలు





## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక వారోత్సవ కార్యక్రమాలు ఈ నెల 13-04-2026 నుండి 18-04-2026 వరకు వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమాల అమలుపై జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల అమలు మరియు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. వారం రోజులపాటు గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం, ప్రమాదాలకు కారణమయ్యే రోడ్ల సమస్యలు మరియు బ్లైండ్ స్పాట్స్ గుర్తించడం, జీబ్రా క్రాసింగ్‌లు మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టనున్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ఆటో, బస్, టాక్సీ మరియు స్కూల్ బస్ డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం, డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన పత్రాల తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై గోల్డెన్ అవర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు మరియు వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవ కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు, విద్యార్థులు, డ్రైవర్లు మరియు స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.



## అండర్ డ్రైనేజీల తో మురుగునీటికి శాశ్వత పరిష్కారం సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య ):-

అండర్ డ్రైనేజీలతో మురుగునీటికి శాశ్వత పరిష్కారం ఉంటుందని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు.

మేజర్ గ్రామపంచాయతీ అయిన కొండమల్లేపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందు ఉన్న ఏకైక లక్ష్యం అని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. అండర్ డ్రైనేజీలతో మురుగునీటికి శాశ్వత పరిష్కారం ఉంటుందని అన్నారు. అంచలంచలుగా ప్రతి వార్డులో డ్రైనేజీలను నిర్మించి మురుగునీరు బహిర్గతంగా పారకుండా చర్యలు చేపడతానన్నారు. పట్టణంలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చొరవ చూపుతున్నానన్నారు. పాలకవర్గంతో కలిసి అధికారుల సమన్వయంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ కోడిదాల పద్మా వెంకటయ్య, వార్డు సభ్యులు బిజిలీ లింగం, గంట మల్లేష్ యాదవ్,వాస్కుల శ్రీను ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## "జై మీమ్ -- జై భీమ్" నినాదాలతో అంబేద్కర్ ర్యాలీని విజయవంతం చేయాలి: బర్రె జహంగీర్

### భువనగిరిలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

యాదాద్రి భువనగిరి/ వార్తా వేదిక సూర్య:-





మహనీయుల జయంతి ఉత్సవాలను కుల, మత భేదాలకు అతీతంగా ఘనంగా నిర్వహించాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14న జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని ఆయన కోరారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని వివిధ మసీదులో నమాజ్ అనంతరం భువనగిరి పట్టణంలోని పలు మసీదులను సందర్శించిన బర్రె జహంగీర్, ముస్లిం మైనారిటీ సోదరులతో ప్రత్యక్షంగా సమావేశమై పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 12న నిర్వహించనున్న మైనారిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

అదేవిధంగా, ఏప్రిల్ 14న నిర్వహించే అంబేద్కర్ ర్యాలీలో ముస్లిం మైనారిటీలు భారీగా పాల్గొని "జై మీమ్ -- జై భీమ్" నినాదాలతో విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో పెరుగుతున్న మతతత్వ వాదాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇలియాస్ భాయ్, ఎం.డి ఫురానుద్దీన్ కౌన్సిలర్,నాఖ బబ్లు, ముస్లిం మైనార్టీ నాయకులు అనీఫ్ మైమన్, ఇక్బాల్ చౌదరి, ఎండి సుజాయిద్దీన్, షేక్ హమీద్ పాష,గఫూర్ బాయ్,ఖాజాం అమీర్ బాయ్, బండార్ రవివర్ధన్ బీరప్ప నరసింహ మాజీ కౌన్సిలర్ ఇటికల దేవేందర్,కుతాడి సురేష్,నాగారం శంకర్, మంద శివ, పులిగిల్ల బాలయ్య, ఐలాపురం బాబు, ఎండి భారీ, ఎండి అమానతుల్లా, ఎడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తా



## చేనేత కార్మికుల రుణమాఫీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



గట్టుప్పల.ఏప్రిల్10.వార్త వేదిక సూర్య:

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్థానాని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేనేత కార్మికులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో చేనేత బీమా రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఆధునిక నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని అన్నారు. మా గ్రామంలో చేనేత కుటుంబాలతో కలిసిమెలిసి జీవించటంతో నా చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు. చేనేత సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని నేతన్నలను ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకపోతానన్నారు. పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానన్నారు. ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారూ.నేతన్నల బీమా పథకం కింద ఏడుగురు వ్యక్తులకు రూ.35 లక్షల విలువ చేసే చెక్కులు, చేనేత రుణమాఫీ పథకం కింద 141 మంది నేతన్నలకు 1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. గట్టుప్పల మండల ఏర్పాటు నా రాజీనామా పుణ్యమే అని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన గట్టుప్పల మండల పరిధిలోని కమ్మగూడెం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం తెరట్ పల్లి గ్రామంలో నిరుపేద మహిళ ఆకుల పద్మ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జౌళిశాఖ ఏడి ద్వారాక్, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ నామని జగన్నాథం, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో వసంత లక్ష్మి,ఎడిఓ గోపాల్, సింగం వెంకటేశం,రావుల రమేష్, దోర్నాల భరద్వాజ్ నేత గజం సత్యం, విరమల్ల శ్రీషేలం, కంచుకట్ల సంపత్, బిమనపల్లి రామయ్య,చందా వెంకటేశం, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,దోర్నాల ఆంజయ్య, పెదగని నరేందర్, మొద్దు గణేష్ చేరుపల్లి ఆంజనేయులు,బిమాగాని మల్లేశం,కర్నాటి శ్రీనివాస్, వార్డు సభ్యులు గట్టుప్పల పుట్టపక చేనేత కార్మికులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఉద్యోగులకు జూన్ 10 లోపు అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించాల్సిందే ...తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, వార్త వేదిక సూర్య

వాళ్ల డబ్బులు వాళ్లకు ఇవ్వడానికి ఎందుకింత నిర్లక్ష్యం..రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ పై రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడానికి ఎందుకు నిర్లక్ష్యం అని రాష్ట్ర హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది ..వారికీ ఇవ్వాల్సిన డబ్బులు అన్ని జూన్ 10 వ తేదీనాటికి ఇవ్వాలని ఆదేశాలు జారీచేసింది ..ఆ తేదీ తర్వాత ఒక్క ఉద్యోగి కూడా బెనిఫిట్స్ రాలేదని చెప్పకూడని కూడా తీర్పులు స్పష్టం చేసింది రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ విషయంలో ఆర్థిక శాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది ..

కాంగ్రెస్ ప్రభుత్వం తమ బెనిఫిట్స్ ఇవ్వడంలేదని, రిటైర్డ్ ఉద్యోగులు వేసిన 754 పిటిషన్ల పట్ల విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది ...ఒక్కో పిటీషన్లో దాదాపు ఒకటి నుండి 10 మంది పిటిషనర్లు ఉన్నారని, ఒక్కో పిటీషన్లో ఎంత మందికి బెనిఫిట్స్ ఇచ్చారో పూర్తి నివేదిక అందజేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు..

రిటైర్డ్ ఉద్యోగులు చాలా సున్నితంగా ఉంటారని, వారి జీవితాలతో చెలగాటం ఆడొద్దని ఆర్థిక శాఖకు హైకోర్టు హెచ్చరించింది ...జూన్ 10వ తేదీకి కేసు వాయిదా వేస్తూ, ఆ లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని, తదుపరి విచారణలోగా ఒక్క పిటిషనర్ కూడా బెనిఫిట్స్ రాలేదని చెప్పకూడదని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది ...

## లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు.. కీలక వ్యాఖ్యలు చేసిన తెలంగాణ డీజీపీ...

హైదరాబాద్, వార్త వేదిక సూర్య

తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు ఉండటం విశేషం.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెలంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో 24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన 42 మందికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్ల నగదును అందజేయడంతో పాటు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులను కూడా జారీ చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పునరావాస అవకాశాలను అందిపుచ్చుకుని, అడవి బాట పట్టిన వారంతా తిరిగి రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు



దేవరకొండ ఏప్రిల్ 10( వార్త వేదిక సూర్య):-

విద్యుత్ ఆర్టిజన్లు ఒక కేటగిరీగా ఏర్పడినప్పటి నుండి వారికి ఎపిఎస్ఇబి రెగ్యులేషన్స్ వర్తింపజేయాలని, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని చేస్తున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎం డి సలీం అన్నారు శుక్రవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండ మాలేపల్లి ఎలక్ట్రిసిటీ కార్యాలయం ముందు ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన సమస్యలపై ప్రారంభమైన ఆర్టిజన్ల సమ్మె శిబిరంలో సిఐటియు ప్రతినిధి బృందం పాల్గొని మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు మద్దతుగా నిలవాలని విద్యుత్ సంస్థలోని పర్మినెంట్ ఉద్యోగులను, రాష్ట్ర ప్రజానీకాన్ని విజ్ఞప్తి చేశారు అత్యంత కీలక రంగంలో, కీలక సమయంలో జరుగుతున్న ఈ సమ్మెలో ఒక కేటగిరీ కార్మికులకు వ్యతిరేకంగా ఇంకొక కేటగిరీ కార్మికులను ఎగదోసే యాజమాన్య ఎత్తుగడలను విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా తిప్పి కొట్టాలని సిఐటియు పిలుపునిస్తున్నది. గతంలో లాగే ఆర్టిజన్ల స్థానంలో శాశ్వత ఉద్యోగులకు డ్యూటీలు వేసే ప్రమాదమున్నది. మీ డ్యూటీ మీరు తప్ప ఎక్స్ట్రా డ్యూటీలు చెయ్యకపోతే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమవుతాయి. రేపు పిఆర్సి కోసం శాశ్వత ఉద్యోగులు పోరాడితే ఖచ్చితంగా ఆర్టిజన్లను యాజమాన్యం వినియోగించవచ్చు. ఇప్పటికే ఆ ప్రయత్నాలు ప్రారంభమైనాయి. ఈ పరిస్థితుల్లో విద్యుత్ రంగంలోని ఉద్యోగులందరూ గరిష్ట ఐక్యతతో యాజమాన్య ఎత్తుగడలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజానీకం కూడా విద్యుత్ ఆర్టిజన్ల న్యాయమైన సమ్మెను ఆదరించాలని, వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని కార్మికవర్గం యావత్తు యూనియన్ల అనుబంధాలకతీతంగా ఈ సమ్మెకు అండగా నిలవాలని కోరారు సమ్మె శిబిరానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య, సిఐటియు ప్రతినిధి బృందం జిల్లా నాయకులు వా యాదగిరి ఎం పర్వత రెడ్డి ఆర్టిజన్ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సంచిక: 315 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శనివారం, ఏప్రిల్ 11, 2026

# నాస్ ఫార్మాస్యూటికల్ లేబరేటరీని తనిఖీ

**అగ్ని ప్రమాదం పై పూర్తి విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలి**

**ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా, చిట్యాల మండలం వెలిమినేడు సమీపంలోని నాస్ ఫార్మసిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ లో సంభవించిన అగ్ని ప్రమాదం పై పూర్తి విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం తో కలిసి ప్రమాదం సంభవించిన నాస్ ఫార్మాస్యూటికల్ లేబరేటరీని తనిఖీ చేశారు.అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు .చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖ, స్థానిక తహసిల్దారు, ఎంపీడీవోలు ప్రమాద సంఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక నాస్ కంపెనీకి ఉన్న అనుమతులపై నివేదిక ఇవ్వాలని, ఉద్యోగుల భద్రత పట్ల తీసుకున్న చర్యల పై పోలీసులు నివేదిక సమర్పించాలని కలెక్టర్, ఎమ్మెల్యేలు ఆదేశించారు.గురువారం రాత్రి చిట్యాల మండలం, వెలిమినేడు వద్ద ఉన్న నాస్ ఫార్మస్యూటికల్ లో రియాక్టర్ వద్ద సంభవించిన అగ్రి ప్రమాదంలో ఉద్యోగులు వెంకటేశ్వర్లు ,లక్ష్మణ్ కుమార్లు గాయపడగా ,వీరిని హైదరాబాద్ లోని డిఆర్డిఓ అపోలో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు ఆసుపత్రి వారితో మాట్లాడడం జరుగుతున్నదని, అంతేకాక పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాద సంఘటనపై విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందని, ముఖ్యంగా సంఘటన జరగడానికి గల కారణాలు, ప్రమాదం అనుకోకుండా జరిగిందా లేదా ఎవరి తప్పిదం వలన సంభవించిందా అన్నది తెలియజేయాలని, సాంకేతికపరంగా సమస్య కారణంగా ప్రమాదం తలెత్తితే అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. నాష్ కంపెనీకి పొల్యూషన్ అనుమతితో పాటు, ఇతర అనుమతుల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. చిట్యాల ప్రాంతంలో ఉండే పరిశ్రమలు చుట్టుపక్కల ప్రజలు, కార్మికులు కాలుష్యం బారిన పడకుండా చూడడంతో పాటు, కార్మికులు, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఉందని ఎవరి ప్రాణాలకు హాని కలిగినా యాజమాన్యంపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రత్యేకించి పరిశ్రమలో పనిచేసే ఉద్యోగుల భద్రత చూసుకోవాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యంపై ఉందని, అలాగే పర్యావరణాన్ని సైతం ఎప్పటికప్పుడు కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరిని హైదరాబాదులోని డి ఆర్ డి ఎల్ అపోలో ఆస్పత్రికి పంపించి మెరుగైన చికిత్స అందించడం జరుగుతున్నదని ,ప్రమాద సంఘటనపై వివిధ శాఖల విచారణ నివేదికలను కోరడం జరిగిందని, ప్రమాదంలో గాయపడిన ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంపెనీ తరపున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, చిట్యాల తహసిల్దార్ విజయ్, ఇతర అధికారులు ఉన్నారు.

# విత్తనం నాటి, కలుపు తీసి పంట కోయడమే కాదు, ఆ పంట "కొనుగోలు శక్తి"గాను మారింది మన తెలంగాణ ఆడబిడ్డలే



రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయం.

**నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ ఏప్రిల్ 10 ( వార్త వేదిక సూర్య):-

గుడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పనపై మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గ్రామాల్లో తాగునీటి సరఫరా పై తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నాను. తాగునీటిని వృధా చేయకుండా, జాగ్రత్తగా నీటిని వినియోగించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న రెండు నెలలు అత్యంత కీలకమైనందున అప్పటి వరకు ఎక్కడా నీటి కొరత రాకుండా చూడాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో 40 మంది కూలీలకు ఒక్క మెట్ ను నియమించుకోవాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ లేని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాలి. అభివృద్ధి పనులలో అధికారులు,

ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. సెంటు భూమి లేకున్నా రేషన్ కార్డు ఉంటే చాలు ప్రమాద బీమా. రేషన్ కార్డు కలిగిన ఇంటి యాజమాని ప్రమాదశాత్తుతో మరణిస్తే వారి కుటుంబానికి ఆదుకోవడానికి జూన్ 2వ తేదీ నాటి నుండి 5లక్షల రూపాయల ప్రమాద భీమా పథకం ప్రారంభం. దళారుల బారిన పడకుండా, రైతులు మద్దతు ధర పొందేలా ఈ కేంద్రాలను వినియోగించుకోవాలని వారు సూచించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, క్వింటాలుకు రూ.2,389 మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం, రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వమని గతంలో మాదిరిగా తాళ్ల పేరుతో ధాన్యంలో కోతలు పెట్టొద్దని సూచించారు. గుడిపల్లి మండలానికి సంబందించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గుడిపల్లి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అండాలు, తహసీల్దార్ ధీవేనమధువాసిని , మండల స్థాయి అధికారులు, మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా తీర్పు రాజ్యాంగ విరుద్ధం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము

**సామాజిక వేత్త, ఉద్యమ నేత డా. పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ను విమర్శిస్తే సహించేది లేదు**

**రిజర్వేషన్ రద్దు అన్నప్పుడు కులం కూడా రద్దుచేయ్యాలి**

**1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వు, ఎస్సీ హోదాను హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతమార్పిడులకు మాత్రమే పరిమితం చేయడం దుర్మార్గం, అందులో క్రైస్తవులను చేర్చాలి**

**భారత ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా కమిషన్ 2007 లో ఇచ్చిన నివేదికను వెంటనే అమలుచ్చేయాలి**

**సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధం త్వరలో రిట్ పిటిషన్ వేస్తాము**

**తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్**

**బిషప్ దుర్గం ప్రభాకర్**

**రెవ. డా. జలగం జేమ్స్ - సూర్యాపేట అధ్యక్షులు**

**రెవ. డా. మెసా దేవసహాయం - హుజూర్నగర్ అధ్యక్షులు**



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య )

శాంతినగర్ సూర్యాపేట నందు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా తీర్పు రాజ్యాంగ విరుద్ధం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామనీ,సామాజిక వేత్త, ఉద్యమ నేత డా. పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ను విమర్శిస్తే ఎవ్వరినైనా సహించేది లేదనీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత, భాషా మైనారిటీలలోని సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్లతో సహా సంక్షేమ చర్యలను సిఫార్సు చేయడానికి భారత ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా జాతీయ కమిషన్ (2004)ను ఏర్పాటు చేసిందనీ . మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన, ఇది 2007లో తన నివేదికనుసమర్పించిందనీ ప్రభుత్వ ఉద్యోగాలలో మరియు ఉన్నత విద్యాసంస్థలలో ముస్లింలకు 10 శాతం, ఇతర మైనారిటీలకు 5 శాతం కోటాను ప్రతిపాదించారునీ మతం మారిన వారికి ఎస్సీ హోదా:ఇస్లాం లేదా క్రైస్తవ మతంలోకి మారిన దళితులను షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కోటా కింద రిజర్వేషన్ ప్రయోజనాలను హోదాను మతపరంగా తటస్థంగా మార్చాలని సిఫార్సు చేయబడిందనీ దళిత క్రైస్తవులు, ముస్లింలు గణనీయమైన వివక్షను ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలోని నిర్ధారణలు నొక్కిచెప్పాయనీ,మునుపు కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ అక్టోబర్ 2022లో ఏర్పాటు చేసిన జస్టిస్ కేజీ బాలకృష్ణన్ విచారణ కమిషన్,హిందూ సిక్కు మతం బౌద్ధం కాకుండా ఇతర మతాలకు(ఉదాహరణకు, క్రైస్తవం, ఇస్లాం) మారిన దళితులకు షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) హోదాను విస్తరించే అవకాశాన్ని పరిశీలిస్తోందనీ. మాజీ సీజేఐ కేజీ బాలకృష్ణన్ నేతృత్వంలోని ఈ ముగ్గురుభారత మాజీ ప్రధాన న్యాయమూర్తి కేజీ బాలకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులుగా డాక్టర్ రవీందర్ కుమార్ జైన్ (పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి) మరియు ప్రొఫెసర్ (డా.) సుష్మా యాదవ్ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సభ్యురాలు) మత మార్పిడి వల్ల తలెత్తే సామాజిక, ఆర్థిక, సాంప్రదాయ మార్పులను మరియు ఇప్పటికే ఉన్న ఎస్సీ సమూహాలపై దాని ప్రభావాన్ని అధ్యయనం చేసిందని దాన్ని కేంద్ర ప్రభుత్వం కావాలనే ప్రక్కన పెట్టింది అన్నారు సామాజిక వివక్ష వంచన అనుభవాల ఆధారంగా, ప్రస్తుతం ఎస్సీ హోదా నుండి మినహాయించబడిన దళిత క్రైస్తవులు మరియు ముస్లింలను చేర్చాలా వద్దా అని నిర్ధారించడం కావాలనే ఆలస్యం చేస్తున్నారని నివేదికను సమర్పించడానికి కమిషన్‌కు మొదట రెండు సంవత్సరాల గడువు ఇవ్వబడిందనీ అక్టోబర్ 2024 నాటికి, ఈ ప్యానెల్‌కు పొడిగింపు ఇచ్చిన కావాలనే వేదిస్తున్నారని,1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వు, ఎస్సీ హోదాను హిందూ, సిక్కు బౌద్ధ మతమార్పిడులకు మాత్రమే పరిమితం చేయడం,దళిత క్రైస్తవులకు అన్యాయం చేస్తున్నారని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14హాసమానత్వ హక్కుకు హామీ ఇస్తుంది, భారతదేశంలో చట్టం ముందు సమానత్వాన్ని లేదా చట్టాల సమాన రక్షణను ఏ వ్యక్తికీ రాజ్యం నిరాకరించకూడదని ఇది నిర్ధారిస్తుంది. ఇది వివక్షను నిషేధిస్తుంది అలాగే ఏకపక్ష ప్రభుత్వ చర్యల నుండి రక్షణ కల్పిస్తుంది

కానీ దళిత క్రైస్తవులను అణచివేస్తూ, అర్థకంగా దెబ్బతిస్తూన్నారని,ఆర్టికల్ 14 భారతదేశంలో చట్టబద్ధ పాలనకు ఒక మూలస్తంభం ఇది నిర్దిష్టంగా ఉండాలి కానీ ఏకపక్షంగా ఉండకూడదని నిర్ధారిస్తుంది కావున ఈ తీర్పు ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం గతంలో చట్టపరమైన ప్రామాణికత కలిగి ఇదే సుప్రీమ్ కోర్టు ఈ.పి. రాయప్ప వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడుహా(1974) కేసులోహా సమానత్వం మరియు నిరంకుశత్వం విరోధులనే సిద్ధాంతాన్ని సుప్రీం కోర్టు సుస్థిరం చేసింది, తద్వారా అన్యాయమైన కార్యనిర్వాహక చర్యలకు వ్యతిరేకంగా ఆర్టికల్ 14ను ఒక రక్షణగా నిలిపిందనీ ఇప్పుడు కూడా సుప్రీమ్ కోర్టు తీర్పును వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేస్తామని, రిట్ పిటిషన్ కూడా వేస్తామని అన్నారు ముఖ్యం గా రెడ్డి, ఖమ్మ, కాపు, వెలమ, బి. సి అన్నీ ఉపకులాలు క్రైస్తవ మతం మారితే అదే కులం అనుసరిస్తున్నారు. ఆలాగే దళిత క్రైస్తవులకు కూడా వర్తింప చేయాలనీ డిమాడ్ చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాస్టర్ రాజు ఉటుకూరి,రెవ. పంది మార్క్,రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ప్రేమ్ సాగర్, కత్తుల సుధాకర్, రెవ. సి. హెచ్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మూఢాచారాల సంకెళ్లను తెంచిన విప్లవ సూర్యుడు 'మహాత్మా జ్యోతిరావు పూలే'

భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, అశాస్త్రీయ ఆచారాల నిర్మూలన కోసం తొలి గళం విప్పిన మహా మనీషి మహాత్మా జ్యోతిరావు పూలే నేడు హేతువాదులు, సైన్సు వాదులు మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఏ అజ్ఞానపు చీకట్లతో పోరాడుతున్నారో, దానికి 150 ఏళ్ల క్రితమే పునాది వేసిన హేతువాది ఆయన. కేవలం అక్షరజ్ఞానం మాత్రమే కాకుండా, సమాజంలో పేరుకుపోయిన 'ఆచారాల అంధకారాన్ని' పారద్రోలడమే విద్య పరమార్థమని ఆయన నమ్మారు.నేడు ఏప్రియల్ 11 ఆయన జయంతి సందర్భంగా ఆయన సమాజంలో మూఢనమ్మకాలని ప్రజల నుండి దూరం చేయడానికి అలాగే ప్రజలను చైతన్య పరచడానికి వారు చేసిన సేవలు ఒకసారి స్మరించుకుందాం.

**అజ్ఞానమే అసలైన బానిసత్వం**

"విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు.. వివేకం లేనివాడు అభివృద్ధికి దూరమవుతాడు" అన్నది పూలే సూక్తి. సమాజంలో మూఢనమ్మకాలు ఎలా పుడతాయి? మనిషి ఆలోచనా శక్తిని కోల్పోయినప్పుడు, ప్రశ్నను చంపేసినప్పుడు అశాస్త్రీయత రాజ్యం ఏలుతుంది. పూలే కాలంలో దళితులు, మహిళలు చదువుకు దూరంగా ఉండాలనే మూఢాచారాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అగ్రవర్ణాల అహంకారాన్ని, పురాణాల పేరుతో సాగే దోపిడీని ఎదిరించడానికి ఆయన సత్యశోధక్ సమాజ్'(సత్య అన్వేషకుల సమాజం) స్థాపించారు.దిని ద్వారా ఎంతో మంది ప్రజలను చైతన్యం చేశారు.

**ఆచారాల సంస్కరణ - హేతుబద్ధత**

పూలే కేవలం మాటలకే పరిమితం కాలేదు. మూఢనమ్మకాల పేరుతో జరిగే ఖర్చుతో కూడిన ఆచారాలను ఆయన నిరసించారు. బ్రాహ్మణ పురోహితులు లేకుండా వివాహాలు జరిపించి, కొత్త సంప్రదాయానికి తెరలేపారు. "దేవుడిని ప్రార్థించడానికి మధ్యవర్తులు ఎందుకు?" అని ప్రశ్నించి, మతపరమైన మూఢత్వానికి హేతుబద్ధమైన సవాల్ విసిరారు. జంతు బలులు, అంటరానితనం వంటివి మతంలో భాగం కాదని, అవి కొందరు స్వార్థపరులు సృష్టించిన భ్రమలని ఆయన నిరూపించారు.

**మహిళా సాధికారత - మూఢత్వంపై పోరాటం**

స్త్రీలను వంటింటికే పరిమితం చేయడం, వితంతువుల తలలు నీలాలు చేయించడం వంటి అమానవీయ ఆచారాలను పూలే తుదముట్టించారు. తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిని చేయడం ద్వారా ఆచారాల కంటే మానవత్వం గొప్పదని చాటారు. అంటరాని వారు తాగునీరు తాగకూడదనే మూఢాచారాన్ని బద్దలు కొడుతూ, తన ఇంటి వాటర్ ట్యాంకును అందరికీ తెరిచి ఉంచిన సాహసి ఆయన.

**నేటి సమాజానికి పూలే స్ఫూర్తి**

నేటి ఆధునిక కాలంలో కూడా మతం, కులం, బాబాల పేరుతో జరుగుతున్న మూఢాచారాలను అరికట్టడమే పూలేకు మనం ఇచ్చే అసలైన నివాళి. సైన్స్ అండ్ టెక్నాలజీ పెరుగుతున్నా, మనుషుల మెదళ్లలో ఇంకా మౌఢ్యం తొలగకపోవడం విచారకరం. 'మూఢనమ్మకాల నిర్మూలన సంఘం' బాధ్యునిగా నా పిలుపు ఏంటంటే.. ప్రతి ఇంట్లోనూ పూలే చూపిన 'సత్య శోధన' జరగాలి. గుడ్డిగా నమ్మడం మాని, శాస్త్రీయంగా ఆలోచించడమే దేశ ప్రగతికి మార్గం,ప్రతి ఒక్కరూ మూఢ నమ్మాకాలని ప్రశ్నించాలి. సైన్సు వైపు అడుగులు వేస్తూ జీవించాలి.



గుర్రాల నాగరాజు జర్నలిస్ట్
(MA,PGDJ)
మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం
రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ
యాదాద్రి భువనగిరి జిల్లా

## మహిళా అభివృద్ధి-సాధికారత పై అవగాహన

యాదాద్రి భువనగిరి /వార్తా వేదిక సూర్య :-



ఆత్మకూర్ (ఏం) మండలంలోని సర్వేపల్లి గ్రామంలో మహిళా భవనంలో బోస్కో సేవ కేంద్రం మరియు వేల్ట్ సౌజన్యంతో నీడ్స్ మంచి పరిసరాల విద్యా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మహిళా అభివృద్ధి-సాధికారత పై అవగాహన కార్యక్రమం నిర్వహించి నీడ్స్ స్వచ్చంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే స్త్రీలు ఆ జీవిత నిర్ణయాలను తానే తీసుకునేలా విద్య ఆర్థిక స్వాతంత్రత సామాజిక సమానత్వం చట్టపరమైన హక్కుల ద్వారా బలోపేతం స్త్రీలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా తాను స్వశక్తిపై విశ్వాసం ఆర్థిక రంగాలలో నిర్ణయాధికారం పొందడమే మహిళాభివృద్ధి మహిళా సాధికారత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఏ శిరీష, వీ బి కే లావణ్య, భారతమ్మ, కవిత ,కె.చంద్రకళ, పద్మ, సత్తమ్మ, మనమ్మ, ఆ. పెద్ద లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరించాలి

**- అఖిలపక్ష పార్టీలు**
**- రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని అఖిలపక్షాల సమావేశం**

**రామన్నపేట ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య ):** గతంలో రద్దయిన రామన్నపేట నియోజ కవర్గం పున రుద్ధరించాలని నియోజకవర్గాల పునర్విభజ నలో రామన్నపేటకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మండల అఖిలపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. కాంగ్రెస్,సిపిఎం,బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక రహదారి బంగళాలో అఖిలపక్ష పార్టీల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మండలారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల రాజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ మం డల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం మాట్లా డుతూ సుమారుగా 50 సంవత్సరాలు కొన సాగిన రామన్నపేట నియోజకవర్గం 2009వ సంవత్సరంలో రద్దు చేయడంతో 20 సంవ త్సరాలు వెనక్కి పోవడం జరిగిందని మండల కేంద్రమైన రామన్నపేటలో డివిజనల్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు అన్ని కూడా అందుబా టులో ఉన్నాయని నియోజకవర్గ కావడానికి ఉన్న సదుపాయాలు ఇప్పటికే ఉ న్నాయని అన్నారు. నియోజకవర్గాన్ని పునరుద్ధరి ంచడం న్యాయమైన డిమాండ్ అని అన్నారు. ఈ పోరాటంలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పిలునిచ్చారు. మరో మహా పోరాటానికి గ్రామాల ప్రజలు సన్నద్ధం కావాలని త్వరలో పోరాట కా ర్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమ ంలో బిజెపి జిల్లా నాయ కులు కన్నెకంటి వెంక టేశ్వర చారి, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి



రవిచంద్ర, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, టిఆర్ఎస్ మండల బత్తుల వెంకటేశం,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మజీద్, కార్యదర్శి యాదాసు యాదయ్య,జినుకల ప్రభా కర్,సాల్వేరు అశోక్, కూరెళ్ళ నర్సింహా చారి, ఎండీ జమీరొద్దీన్, గోదాసు పృధ్వి, నోముల చిర ంజీవి, బొడ్డు సురేందర్, తిరుగుడు మల్లికార్జున్, ఎండీ రెహాన్, కందుల హనుమంతు, బోయిని ఆనంద్, బొడ్డు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**రామన్నపేట ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కునూరు రామచంద్రం, మేడి అరవింద్, చలమల శ్రీనివాస్ రెడ్డి,చిరబోయిన నవీన్ శిల్ప, కునూరు సుస్మిత, లకు నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహకారంతో బోగారం గ్రామ మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి చేతులమీదుగా బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు శాసనసభ్యులు వేముల వీరేశం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, భోగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మధ్యపురి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోగు హరిప్రసాద్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్, వార్డు సభ్యులు గోగు సురేష్ యాదవ్, కనుకు మల్లేశం, చిరగొని శిల్పా నవీన్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో పురుషోత్తం రెడ్డి సేవలు మరువలేనివి

**• రామన్నపేట సాధన సమితి గౌరవ అధ్యక్షులు, పల్లీవాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్**

**రామన్నపేట ( వార్త వేదిక సూర్య):** రామన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుల్లో పురుషోత్తం రెడ్డి ఒకరు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు గత సంవత్సరం నుంచి చేస్తూ వస్తున్నాం పురుషోత్తం రెడ్డి చరిత్రను తెలుసుకోవడం చాలా గొప్ప విషయమని పత్రికా ప్రకటనలో తెలిపినారు.. ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి యాదాద్రి జిల్లా అడ్డగూడూరు గ్రామంలో 1933 లో జన్మించారు మొదటిసారిగా అడ్డగూడూరు సర్పంచిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించినారు రెండుసార్లు శాసనసభ్యునిగా రెండుసార్లు శాసనమండలి సభ్యునిగా ఎన్నికైనారు డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఏఐసీసీ చైర్మన్గా తెలంగాణ ప్రాంతీయ అభివృద్ధి మండలి చైర్మన్గా పని చేసినారు 1947లో కాంగ్రెస్ పార్టీలో చేరినారు హైదరాబాద్ రాష్ట్ర విమోచన ఉ ద్యమంలో నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసినారు 1957 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్లో స్నేహపూరిత వాతావరణ కొరకు మంచి సందేశం పేరిట యాత్ర నిర్వహించినారు 1969 లో ఎమ్మెల్సీగా ఎన్నికైనారు 1969 నుంచి 1972 వరకు రామన్నపేట నియోజకవర్గానికి చెందిన ఇతను చిన్ననీటి వనరుల శాఖ మంత్రిగా పని చేసినారు 1974 నుంచి 1977 వరకు ఆబ్కారి గనుల శాఖ మంత్రిగా పనిచేశారు ఆ తర్వాత మోత్కూర్ సమితి ప్రెసిడెంట్ గా పని చేసినారు రాజకీయాల్లో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ ముందడుగు వేసినారు ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో లాబీయింగ్ తో రాష్ట్రంలో రాజకీయాలను సాచించినారు. రాజకీయాల్లో తనదైన శైలిలో తన ముద్ర వేసినారు ఆయన తెలంగాణ వారిగా ప్రత్యేక గుర్తింపు ఉన్నది. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి నేతనైన వ్యతిరేకించే వ్యక్తిగా ఆయనకు పేరుంది రెండుసార్లు శాసనసభ్యులుగా ఒకసారి ఎమ్మెల్సీగా పని చేసినారు ఎమ్మెల్సీగా ఉన్న కాలంలో 1973లో ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో ఓడరేవుల మంత్రిగా జలగం వెంగళరావు మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పని చేసినా సమయంలో రామన్నపేట నియోజకవర్గానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు తీసుకువచ్చినారు రామన్నపేట మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు ఫైర్ స్టేషన్ ఏర్పాటు రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో ఏర్పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈ నియోజకవర్గానికి తీసుకువచ్చినారు రామన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచిన వారిలో ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ఒకరుగా ఉండడం చాలా గొప్ప విషయమని తెలిపినారు. నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో అనేక కార్యక్రమాలు చేసి నియోజకవర్గాన్ని సాధిస్తామని తెలిపినారు.



# జిపిఓ పై ధాడిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**జిపిఓ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి.**



**మోత్కూరు, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కుషన్ గడ్డ తండాలో అన్నదమ్ములకు వచ్చిన భూతగాదాల తహశీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడి వెళ్లిన జిపిఓ పాతూరి భూపాల్ పై అదే తండాకు చెందిన కొంతమంది ఆ కారణంగా అతనిపై దాడి చేశారని జీపీవో ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్య దర్శి దాసరి వీరన్న ఆరోపించారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా తాము ఉ న్నతాధికారుల ఆదేశాల మేరకే విధులకు వెళ్తుంటామని ,తమ విధులను రాష్ట్రంలో పలుచోట్ల కొంత మంది ఆటంకాలు కలిగిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుషన్ గడ్డ తండా లో జిపిఓ భూపాల్ పై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని.వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో జిపిఓలపై దాడులు కాకు ండా వారికి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆర్ఎస్ఎస్ నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక

**మొయినాబాద్, ఏప్రిల్ 10(వార్తా వేదిక సూర్య) :** ఆరెస్సస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశం మొత్తం మీద వివిధ కార్యక్రమాలు జరుగుతున్నవి అందులో బాగంగా చిలుకూరు, అజీజ్ నగర్ హిమాయత్ నగర్, అప్పోజిగూడ గ్రామాలతో కలిపి ఈ నెల 12 న హిమాయత్ నగర్ లో గల ఎంఎస్ఎస్ గార్డెన్ లో హిందూ సమ్మేళనం జరుగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అత్యక్షులుగా సురేశ్ ఆత్మారాం (బాలాజీ టెంపుల్ శివాలయం పూజారి), ఉపాధ్యక్షులు వడ్ల కృష్ణ, కార్యదర్శి బండారు విక్రమ్ రెడ్డి, కోశాధికారి గున్నాల దశరద్ రెడ్డి, కమిటీ మెంబర్లు కొత్తపల్లి మధుసూదన్, వడ్ల రమేష్, దేప పాండు, అవుసుల శివశంకర్, కళ్లెంల జగపతి, పొద్దుటూరు పాండు, జంబల బాలరాజు, రాజేందర్, తూర్పు మాధవరెడ్డి, ఎల్గని రామకృష్ణ, కుమ్మరి మహేందర్, అమృత, వడ్ల మంజుల, కొత్తపల్లి అనిత తదితరులను ఎన్నుకోవడం జరిగింది.



# మనువాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం

**▸▸ ఎండి జహంగీర్**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**వలిగొండ,ఏప్రిల్ 10 (వార్తావేదిక సూర్య)** మహనీయులు జ్యోతిబాపూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల స్ఫూర్తితో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ రక్షణకై పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు . శుక్రవారం రోజున మండల కేంద్రంలోని సిపిఎం ఆధ్వర్యంలో మహనీయులు జ్యోతిబాపూలే అంబేద్కర్ లా జయంతులను పురస్కరించుకొని రాజ్యాంగం-మనువాద సవాళ్లు అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జహంగీర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రాలను,విలువలను తొలగించి పురాతన తుప్పు పట్టిన మనువాద భావాజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్ని స్తుందన్నారు అందులో భాగంగానే భారత పార్లమెంట్ ని వేదిక చేసుకుని తమకున్న సంఖ్యా బలం చేత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు అనేక కుట్రలను చేస్తుందని అ న్నారు అందుకే 2023 సంవత్సరంలో ప్రారంభించిన నూతన పార్లమెంటు భవన ప్రారంభిం సందర్భంగా 42వ రాజ్యాంగ సవరణ లో లౌకిక, సామ్యవాద అనే పదాలను తొలగించి భారత రాజ్యాంగాన్ని ఇనపరిచే చర్యలను చేపట్టిందన్నారు 1970 సంవత్సర ంలోనే భారత రాజ్యాంగంలో పాలించే పాల కులకు ఒక మతాన్ని ప్రోత్సహించే అవకాశం లేదని, మరో మతాన్ని ద్వేషించే అవకాశం లేదని చెప్పిన కేంద్ర పాలకులు ఒక మతాన్ని ప్రోత్సహిస్తూ మరో కొన్ని మతాలపై విద్వేషాన్ని నింపే చర్యలను చేపడుతుందని ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు భారతదేశం సర్వసత్తాక సామ్యవాద,లౌకిక, గణతంత్ర రాజ్యమని దీన్ని మరిచి వ్యవహరించడం ఏమి టని ప్రశ్నించారు 18 48,1950 దశకాల్లోనే మత ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన జ్యోతిబాపూలే, డాక్టర్ అంబేద్కర్ ల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడా లన్నారు . కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిరస్కరిం చాలని దేశంలో స్వాతంత్రానికి ముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు,2005లో అనేక పోరాటాల ద్వారా సాధించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు మరిన్ని పోరాటాలు నిర్వహిం చాలని వారు పిలుపునిచ్చారు ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు సంగిశెట్టి క్రిస్టఫర్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచందర్, కర్ణకంటి యాదయ్య,కవిడే సురేష్,దుబ్బ లింగం, బూడిద మనమ్మ, ప్రజా సంఘాల మండల నాయకులు రాధారపు మల్లే శం, శీలం ఇందిర, కొండూరు సత్తయ్య, వేముల నాగరాజు,చేగురి నగేష్,దొడ్డి బిక్షపతి,గూడూరు బుచ్చిరెడ్డి,గంగాపురం వెంకటేశం, పెద్ద బోయిన భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.



# గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**వలిగొండ: ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు మంచి పోషకాహారాలను అందించడంతోపాటు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. వార్డ్ మెంబర్ నీలం నరేష్ విద్యార్థులకు పలకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలిగంజి పృధ్వి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, టీచర్ రేవతి, వార్డు మెంబర్ మంటిపల్లి నరేష్, కారోబార్ వనం జనార్ధన్, ఆశ నీరజ, ఆయా దేవేంద్ర తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న పల్లోటి ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**మోత్కూరు, (అడ్డగూడూరు) ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య ):** అకాడమియర్ పూర్తికాకముందే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన మండలంలోని గోవిందాపురంలో నిర్వహిస్తున్న పల్లోటి ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఈ మేరకు సిపిఎం ,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది పాటు చదివిన ఈ పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నేటికి పెట్టకపోవడం దారుణమన్నారు పేద విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్న ఈ పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,లేనియెడల ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. మండల నాయకులు చిప్పలపల్లి నరేందర్, బాలెంలనరేష్, పనుమాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఓటీ భూముల వివరాలు ఇవ్వాలని ఎం ఆర్ ఓ కి దరఖాస్తు

**మహేశ్వరం ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామ రెవిన్యూ పరిధి లోగల పి ఓ టీ భూముల వివరాలు ఇవ్వాలని మహేశ్వరం తహసిల్దార్,కి దరఖాస్తు చేసిన అయిల్ల ఉమా చెంద్రశేఖర్ గౌడ్. గట్టుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల 64 65 సర్వే నెంబర్లలో గల పి ఓ టీ ( ప్రోహిబిటెడ్ /ప్రొటెక్టెడ్ అక్యూపైడ్ అసైనెడ్ టైప్ ) భూమికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని దరఖాస్తు పత్రం ఇవ్వడం జరిగింది. గట్టుపల్లి గ్రామానికి చెందిన భూమిలేని పేద రైతులకు అట్టి భూమిని కేటాయించడం కోసం పోరాడుతున్న గట్టుపల్లి రెండవ వార్డు సభ్యులు అయిల్ల శైలజ చంద్రశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐ లక్ష్మీ నారాయణని సన్మానించిన పల్లెర్ల చేనేత కార్మికులు



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 10, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ లక్ష్మీ నారాయణ ని పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత సహకార సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , చేనేత సహకార సంఘం డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , గుర్రం మల్లేషం , చేనేత నాయకులు పొడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 315
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి శనివారం, ఏప్రిల్ 11, 2026

# తెలంగాణ ఉపసర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన అవిశిపేట ఆంజనేయులు గౌడ్



**మొయినాబాద్ ఏప్రిల్ 10( వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గా మొయినాబాద్ మొయినాబాద్ మండలంలోని చిన్నమంగళారం గ్రామ ఉప సర్పంచ్ అవిశిపేట ఆంజనేయులు గౌడ్ నియమితులయ్యారు తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా అల్లం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయులు గౌడ్ సంవత్సరాలు గా ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు ఇలాంటి ప్రజా సేవకులు అవసరమని కొనియాడారు ఆంజనేయులు గౌడ్ ఈ పదవికి న్యాయం చేస్తారనే పూర్తి నమ్మకం ఉందని తెలిపారు నూతన రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తన పైన నమ్మకం తో ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని రాష్ట్రం లో ఉన్న అందరూ ఉపసర్పంచ్ లకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బాలమణి రాములు,వార్డు మెంబర్లు రమేష్, నిర్మల మహిపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,బిక్షపతి గౌడ్,వెంకటేష్ గౌడ్,శివశంకర్ గ్రామ యువకులు సురేష్,వెంకటేష్,ప్రసాద్,కిరణ్,అనిల్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ కుమార్‌కు ఆత్మీయ సన్మానం చేసిన లక్ష్మణ్

**మోత్కూరు, ఏప్రిల్ 10 (వార్త వేదిక సూర్య);** మండలంలోని దాచారం గ్రామానికి చెందిన పొట్టేపాక సందీప్ కుమార్ ఆక్స్ పర్ట్ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పాపులిజం వెల్ఫేర్ అండ్ ది డిస్మ్కింగ్ ఓటర్ అని తన పరిశోధన పత్రాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. సందీప్ కుమార్ ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం మంత్రుల కార్యాలయంలో ఆయనను ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ సందీప్ కుమార్ భవిష్యత్ లో దేశంలో ఒక మంచి శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు.



# సెల్లోంబావికి రక్షణ గోడలు నిర్మించాలి

- సిపిఎం డిమాండ్




**మోత్కూరు ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య ):** మండలంలోని పాటిమట్ల నుండి క్రాస్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు ప్రక్కన సెల్లోంబావికి రక్షణ గోడ లేకపోవడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. ప్రజా సమస్యలపై పోరుబాటలో భాగంగా శుక్రవారం పాటిమట్ల గ్రామంలోని వివిధ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటిమట్ల నుంచి క్రాస్ రోడ్డుకు వెళ్లే ప్రధాన దారిలో చెరువు పక్కనే సేల్లోంబావి ప్రాంతంలో రహదారికి దగ్గర ఉండి, రక్షణ గోడ లేకపోవడం ప్రమాదాలకు దారితీస్తోందన్నారు. గతంలో పలుమార్లు వాహనదారులు ప్రమాదాలకు గురైనప్పటికీ, సంబంధిత అధికారుల దృష్టికి తమ పార్టీ పక్షాన తీసుకెళ్లినా నేటికి ఏలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రమాదకరంగా మారిన సెల్లోంబావి , కుమ్మరి బావి ప్రాంతాలలో తక్షణమే ఆర్. అండ్. బీ. శాఖ అధికారులు రక్షణ గోడలు నిర్మించి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, కురిమేటి సోమయ్య, బండి రవి, కురిమేటి సాంబయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**( యాదాద్రి భువనగిరి బ్యూరో),ఏప్రిల్ 10 వార్త వేదిక సూర్య:** 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి అరైవ్ – అలైవ్ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ – అలైవ్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉ న్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, డీసీపీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. సిఎస్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ – అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ



ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ మేరకు డిజిపి మాట్లాడుతూ.. అధికారులు అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. రోడ్డు భద్రత కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈ14న అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్ భద్రత ప్రతిజ్ఞ, ఇతర



కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ తరపున అరైవ్ – అలైవ్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్టును పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తే రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లు రద్దుచేసి సహకార సంఘాల ద్వారానే కొనుగోలు చేయాలి

**మోత్కూరు, ఏప్రిల్ 10 (వార్తా వేదిక సూర్య):** చేనేతరంగానికి నష్టం చేసే టెండర్లను రద్దుచేసి సహకార సంఘాల ద్వారానే బెడ్ సీట్లు, దరీస్ కొనుగోలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం ఈ మేరకు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే ఇరావత్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆయన నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 26 నుండి 27 లక్షల విద్యార్థులకు 23 రకాల వస్తువులతో కూడిన కిట్స్ లను పాఠశాల ప్రారంభించిన నాటికి విద్యార్థులకు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు నరేందర్ రెడ్డి తెలియజేశారని తెలిపారు. చేనేత మాగ్గాలపై తయారుచేసిన నాణ్యమైన వస్త్రాలను మే 15 నాటికి ఎంత సరఫరా చేస్తే అంతా ప్రభుత్వం తీసుకుంటుందని చేనేత కార్మికులు ఆందోళన చెందవద్దని నరేందర్ రెడ్డి స్పష్టం చేసినట్లు శాంతి కుమార్ చెప్పారు. చేనేత వివిధ సమస్యలపై ఎంపీ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు శాంతి కుమార్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు ఎర్ర మాధ వెంకన్న, బిసి ఇంట లెక్చువల్ ఫోరం రాష్ట్ర నాయకులు చిక్క దేవదాసు, ఆల్ ఇండియా బేవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి మనోహర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు భాషా బత్తిని రాజేశం, నాయకులు కమ్మరపు మురళి, చిప్ప వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# 13న చందేపల్లి లో అంబేత్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం

- ముఖ్యఅతిథిగా తరలిరానున్న మందకృష్ణ మాదిగ



**మోటకొండూరు, ఏప్రిల్ 10 (వార్త వేధిక సూర్య):** బహుజన ఆశాజ్యోతులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్‌జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మోట కొండూరు మండల అధ్యక్షులు అడేపు శ్రీను పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేదీన మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో నిర్వహించ తలపెట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ముఖ్యఅతి థిగా హాజరవుతున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆడేపు శ్రీను మాట్లాడుతూ మాట్లాడుతూ.. తమ ఆరాధ్య దైవాల విగ్రహాలను సాక్షాత్తు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం గ్రామ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని వీక్షించేందుకు మండలం నలుమూలల నుండి మాదిగ బిడ్డలు, అంబేద్కర్ మరియు బాబు జగ్‌జీవన్ రామ్ అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. చందేపల్లి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా అణగారిన వర్గాల ఐక్యతను చాటాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా ఈ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏం అర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్ మాదిగ, మాజీ సర్పంచ్ బొట్ల నరసింహ మాదిగ ,గ్రామశాఖ అధ్యక్షుడు క్యాడిగళ్ళ నరసింహ మాదిగ, చాడ గ్రామ శాఖ అధ్యక్షులు గంధమల్ల శ్రీనివాస్ మాదిగ, మూటకొండూర్ టౌన్ నాయకులు బొట్ల నవీన్ మాదిగ, బొట్ల నరేష్, బొట్ల గణేష్, పానుగంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు..

# కేఎల్‌ఆర్ సహకారంతో ఆకన్‌పల్లిలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

**మహేశ్వరం ఏప్రిల్ 10 (వార్తవేదిక సూర్య):** మహేశ్వరం మండలం ఆకన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంఛార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, తన 5 లక్షల సొంత నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. గ్రామంలో వీధి వెలుగుల సమస్యను దృష్టిలో ఉ ంచుకుని ఏర్పాటు చేసిన ఈ లైట్లతో గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. అలాగే విధి లైట్స్ ఏ కాకుండా గ్రామంలోని రెండు సీసీ రోడ్లను సాంక్షన్ చేసి సీసీ రోడ్డు పనులను కూడా పూర్తి చేశారు. అందులో ఒకటి సంగెం గణేష్ ఇంటి నుండి పాత గ్రామ పంచాయతీ వరకు 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు ఒకటి, ఈసారి లక్ష్మయ్య ఇంటి నుండి భూపాల్ రెడ్డి ఇంటి వరకు 5 లక్షలతో నిధులతో ఒకటి.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కేఎల్‌ఆర్,కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవాజిగారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర కృష్ణ, రంగారెడ్డి జిల్లా మహిళ సంఘం సభ్యురాలు అయిల్ల కమలమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభు, సంజీవ, బాలమణి, కాట్రవత్ చిట్టిబాయి, కావాలి రమేష్, వీరెందర్, శ్రీనివాస్, కావాలి శేఖర్, కావాలి వెంకటేష్, చాకలి లక్ష్మణ్, నర్సింగ్ రావు, ప్రవీణ్ ,యాదయ్య, నర్సింహా, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు రుణమాఫీ, నేతన్న భరోసా, భీమా చెక్కుల పంపిణీ

» ఎమ్మెల్యేలు కుంభం, వేముల



**(యాదాద్రి భువనగిరి బ్యూరో ),ఏప్రిల్ 10 వార్తా వేదిక సూర్య :** శుక్రవారం రోజు లింగ బసవ గార్డెన్ భువనగిరి నందు చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా మరియు నేతన్న బీమా చెక్కులను ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చేనేత కార్మికులకు అందజేయడం జరిగింది. చేనేత రుణమాఫీ పథకం కింద 19.24 కోట్ల రూపాయలను, చేనేత భరోసా పథకం కింద 3.29 కోట్ల రూపాయలను మరియు నేతన్న బీమా పథకం కింద 2.40 కోట్ల నిధులను యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత కార్మికులకు విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర రావు , అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంక రెడ్డి, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**